తండ్రి హత్యకేసులో జీవితఖైదు

ధర్మవరం, న్యూస్‌టుడే: తండ్రి హత్యకేసులో కుమారుడికి జీవితఖైదు విధిస్తూ హిందూపురం ఏడీజే కోర్టు తీర్పు వెలువరించింది. ధర్మవరం పట్టణ సీఐ హరినాథ్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరం పట్టణంలోని రాజేంద్ర నగర్‌లో 21.12.2007న బీరే రామకేశవులు హత్యకు గురయ్యారు. మృతుని కుమారుడు బీరే చంద్రశేఖర్‌పై అప్పటి పట్టణ సీఐ రామకృష్ణయ్య కేసు నమోదు చేశారు. హిందూపురం ఏడీజే కోర్టులో విచారణ కొనసాగింది. హత్యకేసులో నిందితుడైన చంద్రశేఖర్‌కు జీవితఖైదును విధిస్తూ జడ్జి సీహెచ్ రామచంద్రమూర్తి బుధవారం తీర్పు ఇచ్చారని సీఐ తెలిపారు. పీపీ రాజశేఖర్ కేసును వాదించారని పేర్కొన్నారు.

కుటుంబ సమస్యలతో వివాహిత ఆత్మహత్య

ఉరవకొండ: కుటుంబ సమస్యలతో వివాహిత బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఉరవకొండ పట్టణంలో జరిగింది. ఎస్ఐ నగేష్‌బాబు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని పాతబళ్లారి రహదారిలోని కొలిమి వద్ద ఉన్న కాలనీలో నివాసం ఉంటున్న బషీర్ భార్య జబీనాబేగం (22) బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా స్థానికులు చికిత్స కోసం ఉరవకొండ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. భర్త బషీర్ తాగుడుకు బానిసగా మారి కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని, భర్తను మార్చడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్ఐ చెప్పారు.

ఆటో దిగుతూ ప్రసవం!

- ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఘటన
- తల్లీబిడ్డ క్షేమం



కాన్పు తర్వాత మహిళను స్ట్రెచర్‌పై తీసుకెళుతున్న సిబ్బంది

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ఆటో నుంచి దిగుతూ ఓ గర్భిణి మగ బిడ్డను ప్రసవించింది. పురిటి నొప్పులతో విలవిల్లాడుతున్న ఆ గర్భిణిని ఆఘమేఘాలపై ఆస్పత్రికి తీసుకొచ్చారు. అప్పటికే నొప్పులు ఎక్కువ కావడంతో ఆటో దిగుతుండగానే కాన్పు అయింది. ఈ ఘటన బుధవారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద ప్రధాన రహదారిపై చోటు చేసుకుంది. అనంత నగరం నాలుగో రోడ్డుకు చెందిన సునీతకు ప్రసవ నొప్పులు ఎక్కువ కావడంతో బుధవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఆటోలో తీసుకొచ్చారు. అప్పటికే నొప్పులు ఎక్కువయ్యాయి. ఆస్పత్రి రెండో గేటు ముందు(మున్సిపల్ అతిథి గృహం ఎదురుగా) ఆటో దిగుతుండగా ఆ గర్భిణి కుప్పకూలింది. పైకి లేవలేకపోయింది. అందరూ చూస్తుండగానే ప్రసవించింది. అక్కడే ఉన్న పారిశుద్ధ్య కార్మికురాలు, ఎఫ్ఎన్ఓ స్ట్రెచర్ తీసుకొచ్చారు. అక్కడే బొడ్డు కత్తరించారు. ప్లేజంటా తొలగించారు. ఆ తర్వాత ఆస్పత్రి ప్రసూతి విభాగానికి తీసుకెళ్లారు. తల్లీబిడ్డ బాగున్నారంటూ ఆమె భర్త ఆది తెలియజేశారు. మరో విషయం ఏమంటే.. సునీత నొప్పులు వస్తున్నాయంటూ మంగళవారం(22న) ఆస్పత్రి ఓపీకి వచ్చింది. ఇంకా గడువు ఉందంటూ వెనక్కి పంపించారు. అప్పుడే అడ్మిట్ చేసి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదు.

పూల రైతుకు కాసుల దండ

- బంతి కిలో రూ.50.. కనకాంబరం రూ.630
- పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి



మారిశెట్టిపల్లిలో విరబూసిన బంతి

కదిరి, న్యూస్‌టుడే: వివాహ వేడుకకైనా.. పండగల సంబరమైనా.. మనసును మురిపించే ముస్తాబుకైనా గుర్తొచ్చేది పూలే. అందుకే దేవుడి ఉత్సవాలు.. శుభకార్యాలు.. ముఖ్యులు హాజరయ్యే వేదికలను కనువిందు చేసే రంగుల హరివిల్లులాంటి పుష్పాలకున్న ప్రాధాన్యం చెప్పలేనిది.. అంతటి ప్రాముఖ్యత కలిగిన పూలసాగు రైతుకు పండగొచ్చింది. శ్రావణమాసం మొదలుకుని శుభకార్యాలు.. పండగలకు అంకురార్పణ జరిగింది.. బుట్టల కొద్దీ వచ్చే పూలకు గిట్టుబాటు ధరలు పలుకుతూ రైతులకు ఆనందాన్ని చేరువ చేసింది. ఆరుగాలం రెక్కల కష్టం మీద బతికే రైతన్న మోములో చిరుదరహాసం మెరుస్తోంది.

నిన్నటి మొన్నటి దాకా పూలసాగును భారంగా నెట్టుకొస్తున్న రైతులకు వరుస పండగలతో ఊరట లభించింది. కిలో రూ.300 పలికిన కనకాంబరం ధర వినాయకచవితితో అమాంతం పెరిగింది. తాజాగా కదిరి మార్కెట్‌లో బంతిపూలు రూ.50, కనకాంబరం రూ.630తో విక్రయిస్తున్నారు. పండగ రెండు రోజులే ఉండటంతో వ్యాపారులతో పూల మార్కెట్ కిటకిటలాడుతోంది. రేపటి నుంచి దసరా పూర్తయ్యే వరకు వాతావరణం అనుకూలిస్తే ధరలు 20 నుంచి 30శాతం పెరిగే అవకాశం ఉన్నట్లు వ్యాపారులు అంచనా వేస్తున్నారు. వినాయకచవితి, దసరా పండగలను ఉద్దేశించి సాగు



దేగానిపల్లిలో సాగయిన కనకాంబరం

చేసిన బంతిపూలకు మంచి ధరే ఉంటుందని ఆశపడుతున్నారు. అయితే వర్షాలు ముసురుకుంటే ఇబ్బంది పడాల్సి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

మార్కెట్‌కు 600 కిలోల కనకాంబరం

కదిరిలో నిర్వహిస్తున్న దినసరి మార్కెట్‌కు సుమారు 600 కిలోల కనకాంబరం పూలు వస్తున్నాయి. ఇక్కడే కాకుండా వెసులుబాటును బట్టి రైతులు ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 90 హెక్టార్లలో కనకాంబరం, మరో 60 హెక్టార్లలో బంతి పూలు సాగు చేశారు. కదిరి సమీప గ్రామాల రైతులు తాము పండించిన పూలను కదిరికి తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు. వ్యాపారులు మార్కెట్‌కు వచ్చిన పూలను కొని బెంగళూరు, చెన్నై, విజయవాడ, హైదరాబాద్, హాస్పేట్, గుంటూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. కొందరు వ్యాపారులు విడి పూలను, మరికొందరు అల్లిన పూలు తీసుకెళ్లి మార్కెట్ చేస్తున్నారు. తద్వారా డిమాండ్‌ను బట్టి రూ.వంద దాకా సంపాదిస్తున్నారు. పూల సాగుపై ఆధారపడి వేల సంఖ్యలో కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి.

ధరలు మరింత పెరుగుతాయి



శ్రావణ మాసం నుంచి పూల ధరలు బాగున్నాయి. ప్రస్తుతం వినాయకచవితి పండగతో డిమాండ్ పెరిగింది. ఈ వారం కనకాంబరం కిలో రూ.800, బంతి పూలు రూ.80 దాటే అవకాశం ఉంది. పూల నాణ్యతను బట్టి గిరాకీ ఉంటుంది. వరుస పండగలతో పూలపై ఆధారపడి పనిచేసే వారందరికీ ఆదాయం సమకూరుతోంది. వర్షాలు పెరిగితే ఇబ్బంది పడాల్సిందే. **- భాస్కర్, పూల మండీదారుడు**

ధర స్థిరమైతే పూల బాటే



ధర స్థిరంగా ఉంటే రైతుకు పూలబాటే. నేను 40 సెంట్ల భూమిలో కనకాంబరం సాగు చేశా. ప్రతినెలా ఐదారు కోతల పూలు వస్తున్నాయి. కోతకు 25 కిలోల చొప్పున దిగుబడి వస్తోంది. క్రితం వారం కిలో రూ.500తో విక్రయించాను. ఈ వారం ముఖ్యమైన పండగ ఉండటంతో ధర మరో రూ.200 పెరిగే అవకాశం ఉంది. దసరా పండగ రైతుకు ఊరటనిస్తుందని ఆశిస్తున్నా. **- భాస్కర్‌నాయుడు, రైతు**

ఎకరాలో సాగు



ఒకటిన్నర ఎకరంలో సాగయిన బంతిపూలు విరబూశాయి. ఎకరానికి రెండు టన్నుల దాకా దిగుబడి వస్తుందని భావిస్తున్నాం. గత వారం అంతంత మాత్రంగా ఉన్న ధర వినాయక చవితికి కిలో రూ.80 వరకు ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే జరిగితే పూలసాగు కరవు పరిస్థితులకు ఊరట ఇవ్వనుంది. అయితే వర్షం తాకిడికి గురికాకుండా మేలు. **- మహేష్, బంతిసాగు రైతు**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన్

డిజిలాకర్‌లో అన్ని పత్రాలు భద్రం

కలెక్టర్ వీరపాండియన్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బీకేఎస్ మండలంలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, విద్యార్థులు, విద్యావంతులు, రైతులు ప్రతి ఒక్కరూ డిజిలాకర్ ఖాతాలు తెరిచేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ తెలిపారు. బుధవారం ఆయన బుక్కరాయసముద్రం ఎంపీడీవో కార్యాలయంలో డిజిలాకర్ పైలెట్ ప్రాజెక్ట్‌ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. 'కేంద్రప్రభుత్వం ఈ డిజిలాకర్ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. ప్రజలు తమ వ్యక్తిగత రికార్డులు, ధ్రువపత్రాలు, ముఖ్యమైన రికార్డులు, పట్టాదారు పాసుబుక్కులు, కరెంటుబిల్లు, విద్యార్థుల, ఉద్యోగుల విలువైన పత్రాలు దాచుకోవచ్చు. జిల్లాలో మొదటిసారిగా బీకేఎస్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకున్నాం. ఈ లాకర్ ఆధార్ కార్డు ఆధారంగా పనిచేస్తుంది. దేశంలో ఎక్కడికి వెళ్లినా ధ్రువపత్రాలు అందుబాటులో ఉంటాయి. రెండు రోజుల్లో మండలంలో అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది డిజిలాక్ ఖాతాలు తెరవాలి. అనంతరం ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలకు ఈ లాక్‌పై అవగాహన కల్పించాలి.

బుక్కరాయసముద్రం మండల అధికారులు, ఉద్యోగులపై నమ్మకంతో ఈ కార్యక్రమం మీ మండలానికి అప్పగిస్తున్నాం. కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు' అని అన్నారు. అనంతరం ఆర్డీవో మలోల మాట్లాడుతూ.. 19 రోజుల్లో మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లి డిజిలాక్ గురించి ప్రజలకు తెలపడంతో పాటు డిజీలాక్ ఖాతాలు తెరిపిస్తామన్నారు. కార్యక్రమంలో జేసీ రమామణి, డీఈవో లక్ష్మీనారాయణ, కార్యక్రమం ప్రచార అధికారి దీక్షితులు ఆర్డీవో మలోల, తహసీల్దారు రామకృష్ణయ్య, ఎంపీడీవో ప్రదీప్‌కుమార్, ఇతర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఈలు, కంప్యూటర్ ఆపరేటర్ల నియామకం

అనంత గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా గృహనిర్మాణ సంస్థలో పొరుగు సేవల కింద కంప్యూటర్ ఆపరేటర్ల నియామక ప్రక్రియ పూర్తయింది. మొత్తం 70 మంది ఆపరేటర్లకు నియామక పత్రాలు అందజేశారు. జిల్లా ప్రశాంతి మహిళా సమాఖ్య ద్వారా ఈ నియామకాలు చేశారు. పట్టణ గృహ నిర్మాణాలకు సంబంధించి ఏడుగురి ఏఈల నియామకం కూడా పూర్తయింది. ఆపరేటర్లు రెండుమూడు రోజుల్లో విధుల్లోకి రానున్నారు. పొరుగు సేవల కింద ఇప్పటికే 80 మంది వర్క్ఇన్‌స్పెక్టర్లను నియమించారు.



యువతకు జ్ఞాపిక అందజేస్తున్న రిజిస్ట్రార్

పీజీతోనే నైపుణ్యాల పెంపు

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: నిత్య జీవితంలో పాలిమర్ల పాత్ర మిళితం కావడం వల్లే యువత ఉపాధికి వారధిగా నిలుస్తోందని ఎస్కేయూ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబు పేర్కొన్నారు. ఎస్కేయూలోని పాలిమర్‌సైన్సు విభాగంలోని పలువురు విద్యార్థులు ప్రాజెక్టు వర్కు పూర్తి చేసి అదే కంపెనీలో ఉద్యోగాలు సాధించడంతో బుధవారం అభినందన సభ నిర్వహించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ, విద్యార్థులు ఏ కోర్సు చేసినా మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టుపై పట్టు సాధించాలన్నారు. ఆరోగ్యంతోపాటు నిత్యజీవితంలో వివిధ వస్తువుల వినియోగంలోనూ పాలిమర్ల ప్రాధాన్యం పెరిగిందన్నారు. ఎస్కేయూలో పీజీ చేసిన యువతకు ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాలు కల్పిస్తామన్నారు. రెక్టార్ లజపతిరాయ్ మాట్లాడుతూ, విభాగంలో ఉన్న వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజానికి ఉపయుక్తమైన అంశాలపై యువత పరిశోధనలు చేయాలన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ప్రధానాచార్యులు రంగస్వామి, డీన్ హుస్సేన్‌రెడ్డి, ఇన్‌ఛార్జి విభాగాధిపతి సుబ్బారావు, బీఎస్ఆర్ ఎమిరిటస్ ఆచార్యులు చౌడోజీరావు తదితరులు పాల్గొన్నారు.

త్యాగశీలి ప్రకాశం పంతులు



టంగుటూరు చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న రెండో జేసీ సయ్యద్‌ఖాజా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : త్యాగశీలి, ధైర్యశాలి, ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు అందరికీ ఆదర్శప్రాయులని రెండో జేసీ సయ్యద్‌ఖాజామోహిద్దీన్ కొనియాడారు. బుధవారం కలెక్టరేట్‌లోని చిన్నసమావేశ మందిరంలో టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. రెండో జేసీ సయ్యద్‌ఖాజా, డీఆర్వో మల్లీశ్వరీదేవి తదితరులు టంగుటూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెండో జేసీ మాట్లాడుతూ 1904లో మద్రాసు అత్యున్నత న్యాయస్థానంలో న్యాయవాదిగా పనిచేశారని, 1907లో బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాలకు ఆకర్షితులైన ప్రకాశం పంతులు స్వాతంత్ర్య ఉద్యమాల వైపు నడిచి అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. నన్ను కాల్చండని ఆంగ్లేయులకు గుండెను చూపించి ధైర్యశాలి అన్నారు. అందుకే ఆయనకు ఆంధ్రకేసరి బిరుదు వచ్చిందన్నారు. 1953లో ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలకు సుపరిపాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు గాయత్రీదేవి, ఆనందరావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు వరదరాజులు, వెంకటసుబ్బయ్య, వెంకటనారాయణ, సోమశేఖర్, వరప్రసాద్, మీకోసం ప్రత్యేక తహసీల్దారు అనుపమ తదితరులు పాల్గొన్నారు.

సమర్థంగా 'వనం-మనం'

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో 'వనం-మనం' కార్యక్రమం సమర్థంగా అమలు జరిగేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని కలెక్టర్ వీరపాండియన్ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1.06 కోట్ల మొక్కలు లక్ష్యం కాగా.. 10.50 లక్షల మొక్కలను నాటించామన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామన్నారు. అనంతరం సీఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాపై సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఉంచాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇసుక దందాకు అడ్డుకట్ట వేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటైన మద్యం దుకాణాల తొలగింపునకు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీసీలో రెండో జేసీ సయ్యద్ ఖాజా, డీఆర్వో మల్లీశ్వరీదేవి తదితరులు పాల్గొన్నారు.



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన్

హిందూపురం

రోడ్డు ప్రమాదంలో గాయాలు

మొరంపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోడూరు పంచాయతీ మొరంపల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు... చేనేపల్లికి చెందిన నరసింహప్ప కొడికొండలో సొంత పనులు ముగించుకుని ద్విచక్రవాహనంలో తిరుగు ప్రయాణమయ్యారు. మొరంపల్లి వద్దకు రాగానే రామప్ప అనే వ్యక్తిని ఢీకొన్నారు. రామప్ప స్వల్పగాయాలతో బయటపడ్డారు. నరసింహప్పకు తీవ్ర గాయాలవటంతో 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వాహనం అదుపుతప్పి...



గాయపడ్డ ఆనంద్

చోళసముద్రం(లేపాక్షి): మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తితో పాటు జింకకు గాయాలయ్యాయి. కర్ణాటకలోని బాగేపల్లికి చెందిన ఆనంద్ బుధవారం ద్విచక్రవాహనంలో హిందూపురం వైపు వెళ్తుండగా చోళసముద్రం సమీపంలో జింక అడ్డొచ్చింది. వాహనం అదుపు తప్పటంతో ఆనంద్ గాయపడ్డారు. ఆయన్ను స్థానికులు 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జింకకూ గాయాలవటంతో ఏఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు అటవీ శాఖాధికారులకు సమాచారం అందించారు. స్థానికంగా చికిత్సలు అందించి పుట్టపర్తికి తీసుకెళ్లారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

శ్రీవిద్యారణ్య విద్యార్థుల ప్రతిభ

నింకంపల్లి(హిందూపురం గ్రామీణం),న్యూస్‌టుడే: కళ్యాణదుర్గంలో 21న నిర్వహించిన శ్రీసరస్వతి విద్యామందిరం పాఠశాలల విద్య-వైజ్ఞానిక ప్రదర్శనలో నింకంపల్లి శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయ విద్యార్థులు ప్రతిభచాటారు. సంస్కృత జ్ఞాన పరీక్ష విభాగంలో జిల్లాస్థాయి ప్రథమస్థానం సాధించిన సాయినితిన్(9వ తరగతి), సుధీర్(7వ తరగతి), లోకేష్ (8వ తరగతి), వేదగణితం విభాగంలో ప్రథమస్థానం పొందిన చిదానంద(5వ తరగతి), తరుణ్, పవన్‌ప్రజ్వల్(7వ తరగతి)ను బుధవారం విద్యాలయ ప్రధానోపాధ్యాయుడు ఇ.నరసింహులు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

చోళసముద్రం(లేపాక్షి), న్యూస్‌టుడే: చోళసముద్రం పంచాయతీ నాగానిపల్లి నుంచి మల్లిరెడ్డిపల్లికి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు శశిధర్‌ను బుధవారం ఎస్ఎంసీ కమిటీ సభ్యులు సన్మానించారు. ఎంఈవో నాగరాజునాయక్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉత్తమ పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు మారుతీ శ్రీనివాస్, నాగసాయినాథ్, నరసింహులు, విజయ్, రాధాకృష్ణ, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయున్ని సన్మానించిన ఎంఈవో తదితరులు

నేడు ఉలవల పంపిణీ

పరిగి: మండల పరిధిలోని మోదా, బందార్లపల్లి, కొడిగెనహళ్లి, శాసనకోట గ్రామాలకు చెందిన రైతులకు గురువారం ఉలవలు పంపిణీ చేస్తున్నామని పరిగి ఏఓ టి.చైతన్య తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఉలవలను రైతులు తప్పనిసరిగా విత్తుకోవాలని సూచించారు. ఇప్పటివరకు ఏ పంట సాగు చేయనివారికి ఉలవలు అందజేస్తామని చెప్పారు.

నీటికోసం పాట్లు

● నిబంధనలు బేఖాతర్ ● యథేచ్ఛగా బోర్ల తవ్వకం

హిందూపురం, న్యూస్‌టుడే: వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో పంటలు కాపాడుకునేందుకు రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు. లెక్కకు మించి బోర్లు తవ్విస్తున్నారు. నియోజకవర్గవ్యాప్తంగా 1480 బోర్లు ఉన్నాయి. గ్రామాల్లో తాగునీటి కోసం ఇప్పటికే 231 బోర్లు వేశారు. భూగర్భజలాలు అడుగంటడంతో సగానికిపైగా బోర్లలో నీళ్లు తగ్గాయి. మళ్లీ కొత్తగా తవ్వించేపనిలో పడ్డారు. 800-900 అడుగుల వరకు వేసినా నీళ్లు పడక పోవటంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. నీరు, భూమి, చెట్టు చట్టాని(వాల్టా)కి కిందిస్థాయి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. పరిగి, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో స్థిరాస్తి వ్యాపారులు చాలామంది భూములు కొనుగోలు చేశారు. అందులో బోర్లు వేసి నీటిని సమకూర్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. వాల్టా నిబంధనల ప్రకారం గ్రామాలవారీగా నీటి లభ్యతను అనుసరించి అక్కడ బోర్లు వేసుకునేందుకు అవకాశముందా లేదా అన్నది ముందుగానే రెవెన్యూ అధికారులు తెలియజేయాలి. జలమట్టం అడుగంటిన గ్రామాల్లో బోర్ల తవ్వకాన్ని పూర్తిగా నిషేధించారు. మండలాల్లో పంచాయతీల వారీగా భూగర్భజలాల పరిస్థితి అంచనా వేసి బోర్ల తవ్వకానికి జిల్లా కేంద్రం నుంచే అనుమతులు ఇచ్చేది లేనిది చెబుతున్నా పంటలు ఎండుతుండటంతో అనుమతులు వచ్చేలోపే కొత్తవి వేస్తున్నారు.



చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు..

వాల్టా చట్టాన్ని అతిక్రమించి బోర్ల తవ్వకం చేపడితే చర్యలు తీసుకుంటాం. వర్షాలు పడకపోవటంతో హిందూపురం నియోజకవర్గ రైతులు పంటల్ని కాపాడుకొనే ప్రయత్నంలో ఆర్థికంగా చితికిపోతున్నారు. గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తాం. **- రామ్మూర్తి, ఆర్డీఓ, పెనుకొండ**

నిబంధనలు కఠినతరం చేసినా..

☛ జలవనరులశాఖ అనుమతి పొందాకే బోరు వేయాలి. నీరు ఎంత లోతులో ఉందో సమీక్షించి సంబంధిత అధికారులు అనుమతి ఇవ్వాలా వద్దా అన్నది నిర్ధారిస్తారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది గ్రామాలకు వెళ్లి పరిశీలిస్తారు. బోరు, బోరుకు మధ్య 500 మీ.లు ఉంటేనే తవ్వకానికి అనుమతిస్తారు.

☛ చిలమత్తూరు, లేపాక్షి, పరిగి, హిందూపురం గ్రామీణం, ఓడీసీ, పుట్టపర్తి, అగళి, తదితర మండలాల్లో 55 గ్రామాలను నిషేధిత గ్రామాలుగా గుర్తించారు. అక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ బోర్ల తవ్వకానికి అనుమతి ఇవ్వరు. రాత్రివేళ గుట్టుచప్పుడు కాకుండా తవ్వుతున్నారు. రైతులు ఇష్టారాజ్యంగా బోర్లు వేసి ఆర్థికంగా చితికిపోకూడదన్న ఉద్దేశంతోనే నిబంధనలు విధించినా సక్రమంగా అమలుకావటంలేదు. రెవెన్యూ సిబ్బందే లోపాయికారీగా సహకారం అందిస్తూ బోర్ల తవ్వకానికి మార్గాలు చూపుతున్నారు. రైతుల మాటున స్థిరాస్తి వ్యాపారులు బోర్ల తవ్వకం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సమస్య తీర్చాల్సి ఉన్నా బోర్ల తవ్వకంపైనే ఆధారపడుతున్నారు.

ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కొడిగెనహళ్లి(పరిగి), న్యూస్‌టుడే: స్వచ్ఛ కొడిగెనహళ్లిగా తీర్చిదిద్దేందుకు పంచాయతీలో ప్రతి ఇంట మరుగుదొడ్డి నిర్మించుకోవాలని తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఎంపీడీవో బాలమునయ్య ప్రజలకు సూచించారు. బుధవారం మండలపరిధిలోని కొడిగెనహళ్లిలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను వారు పరిశీలించారు. పనులు వేగవంతం చేసి మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. కొడిగెనహళ్లి పంచాయతీకి మొదటి విడతలో 1365 మరుగుదొడ్లు మంజూరయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హారతి, వీఆర్వో గురుప్రసాద్, పంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలకు స్థలపరిశీలన

కంచిసముద్రం(లేపాక్షి), న్యూస్‌టుడే: మండలంలోని కంచిసముద్రం, మామిడిమాకులపల్లి, వీబూదిపల్లి, పి.కొత్తపల్లి, గలిబిపల్లి ప్రాథమిక పాఠశాలలను బుధవారం మండల తహసీల్దార్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులు సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ పాటించాలని, వారంలో మూడురోజులు కోడిగుడ్లు తప్పక అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల నూతన భవనాల నిర్మాణాలకు స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో సులోచన, ఎంఈవో నాగరాజునాయక్, ఐసీడీఎస్ సీడీపీవో నాగమల్లీశ్వరి, పంచాయతీరాజ్ డీఈ ప్రభాకర్‌చౌదరి, ఏఈ హనుమేనాయక్, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

రాయితీ రుణాలు సద్వినియోగం చేసుకోండి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీతో ఇచ్చే రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నౌజియాభాను తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ముఖాముఖి జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రుణాలను సద్వినియోగం చేసుకుని తిరిగి బ్యాంక్‌కు చెల్లించాలన్నారు. జడ్పీటీసీ లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులు మంజూరైన యూనిట్లను కచ్చితంగా మొదలుపెట్టాలన్నారు. అనంతరం ఎంపీడీవో శివానంద్‌నాయక్ మాట్లాడుతూ ఎస్సీలు 56 మందికి 20 మంది, ఎస్టీలు 13మందికి 10 మంది, బీసీలు 203 మందికి 116, కాపులు 42 మందికి 23, మైనార్టీలు 27 మందికి 11 మంది హాజరయ్యారు. లబ్ధిదారుల ధ్రువీకరణపత్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో కోడూరు బ్రాంచ్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, కొడికొండ ఆంధ్ర ప్రగతి బ్యాంక్ మేనేజర్ జయశంకర్, బూదిలి బ్యాంక్ మేనేజర్ లక్ష్మీకిరణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అభ్యర్థులతో మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్లు



నిర్వాహకులతో చర్చిస్తున్న వెంకటస్వామి తదితరులు

భద్రత బాధ్యత ఏజెన్సీదే

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రిలో సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. ఎవరు ఎప్పుడు, ఎక్కడ విధుల్లో ఉంటారో తెలియని పరిస్థితి నెలకొనడంతో సంబంధిత ఏజెన్సీ(ఈగల్) నిర్వాహకులు బుధవారం హిందూపురం ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో సెక్యూరిటీపరంగా ఎదురవుతున్న సమస్యలను ఏజెన్సీ నిర్వాహకులకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జేఈ వెంకటస్వామి, ఆస్పత్రి ఆర్ఎంఓ రుక్మిణి వివరించారు. ఆస్పత్రిలో ఏదైనా జరిగితే సెక్యూరిటీ వారిదే పూర్తి బాధ్యతన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు మునిబాల, సురేంద్ర, సాయినితిన్ మాట్లాడుతూ భద్రతాపరంగా ప్రతినెలా శిక్షణ ఇవ్వడమే కాక రోగులతో ఎలా మెలగాలో తెలియజేస్తున్నామన్నారు. ఆస్పత్రిలో దోమలు, ఎలుకల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని, ఎప్పటికప్పుడు శుభ్రతచర్యలు పాటించటంలేదని, ఇలాగే కొనసాగితే ఆస్పత్రిపరంగా తాము వేసే మార్కుల శాతం పూర్తిగా తగ్గిస్తామని వైద్యాధికారులు హెచ్చరించారు.

కూరగాయల ధరలు (కిలో/రూ.ల్లో) (నిన్నటివి)

వంకాయ 30, మిరప 60-70, బీరకాయ 40, గోరుచిక్కుడు 30, బెండకాయ 30, బీన్స్ 40, టమోటా 40, ముల్లంగి 30, కోస్ 20, కాలీఫ్లవర్(ఒకటికి) 20, మునక్కాయలు 60, ఉల్లిపాయలు 40, వెల్లుల్లి 80, ఆలుగడ్డలు 20, బీట్‌రూట్ 40, కాకర 60, క్యారెట్ 60, సొరకాయ 30, క్యాప్సికమ్ 40, పచ్చిబఠాణి 30, ఎండుకొబ్బరి 100, గుమ్మడికాయ 40, దొండకాయ 40, బఠాణి 100, చిక్కుడు 40, పొట్లకాయ 40.

హిందూపురం

అంగన్‌వాడీలో రంగుల దినోత్సవం

ఎస్.సడ్లపల్లి(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: సడ్లపల్లి ఎన్టీఆర్ కాలనీ అంగన్వాడీ పాఠశాలలో బుధవారం పసుపుపచ్చ రంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పసుపుపచ్చ రంగుల వస్త్రాల ధరించి, గణేష మాస్కులతో వచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీఓ శ్రీలత, సూపర్‌వైజర్ ఆనందమ్మ, కార్యకర్తలు కె.లక్ష్మీదేవీ, ఎం.ఎ.లక్ష్మీదేవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రకాశం పంతులు జయంతి



లేపాక్షిలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్

లేపాక్షి, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బుధవారం మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీవో సులోచన, ఎంఈవో నాగరాజునాయక్, ఐసీడీఎస్ సీడీపీవో నాగమల్లీశ్వరీ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సేవలను స్మరించుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రకాశం పంతులు జీవిత చరిత్రపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలప్ప, ఎన్ఎస్ఎస్ పీవో నాగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు. స్థానిక ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులకు పలు అంశాల్లో పోటీల్లో నిర్వహించి విజేతలుగా నిలచిన అఫ్రిన్, శ్రావణి, ఇందులకు బెంగళూరుకు చెందిన ఆర్‌టీ అసోషియేట్స్ కంపెనీ కార్యదర్శి రమేష్ రూ.25వేలు నగదు అందించారు. పేద విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించిన రమేష్‌ను ప్రధానోపాధ్యాయులు శేషగిరిబాబు, సిబ్బంది సన్మానించారు.

చిలమత్తూరు: ప్రకాశం పంతులు జయంతిని మండల కేంద్రంలో ఎంపీపీ నౌజియాభాను, జడ్పీటీసీ లక్ష్మినారాయణరెడ్డి ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లుర్పించారు. ఎంపీడీవో శివానంద్‌నాయక్, సర్పంచి నారాయణ, సూపరింటెండెంట్ రమణ, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, కెంచరాయప్ప, తెదేపా నాయకుడు అన్సర్, మాజీ తెదేపా మండల కన్వీనర్ నందీశప్ప తదితరులు పాల్గొన్నారు.



చిలమత్తూరులో...

నేడు డయల్ యువర్ ఛైర్ పర్సన్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని, పరిష్కరించడానికి గురువారం డయల్ యువర్ ఛైర్‌పర్సన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ లక్ష్మీ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను 08556-228599 నెంబర్‌కు ఉదయం 10.30 నుంచి 11.30 వరకు ఫోన్ చేసి చేసి తెలియజేయాలని కోరారు.

ప్రణాళికాబద్ధంగా పట్టణాభివృద్ధికి చర్యలు

మోడల్ కాలనీ(హిందూపురం పట్టణం), న్యూస్‌టుడే: నిధుల లభ్యతను అనుసరించి పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాము పేర్కొన్నారు. పట్టణంలోని మోడల్ కాలనీలో రూ.10 లక్షల ఎస్సీ ఉప ప్రణాళిక నిధులతో కాలువ నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భారతి, తెదేపా నాయకులు నాగరాజు, రమణమూర్తి, మురళి, గోపి, సనావుల్లా, వెంకటేశులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మధాతు పోషకాలను తీసుకోండి

లేపాక్షి, న్యూస్‌టుడే: అధిక దిగుబడులు సాధించేందుకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సూక్ష్మధాతు పోషకాలను తీసుకోవాలని ఎంపీపీ హనోక్ తెలిపారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో బుధవారం పది మంది రైతులకు ఉచితంగా సూక్ష్మధాతు పోషకాలు అందించారు. ఎంపీపీ మాట్లాడుతూ పంట నమోదు చేయించుకున్న రైతులందరికీ పాస్‌పుస్తకానికి 4 బస్తాలు చొప్పున ఉచితంగా సూక్ష్మధాతు పోషకాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. వాటిని అన్ని రకాల పంటలకు వినియోగించవచ్చన్నారు. ఆయన వెంట వ్యవసాయాధికారి సురేంద్రనాయక్, సర్పంచి మాలక్క, ఎంపీటీసీ నాగభూషణప్ప, నాయకులు వెంకటేశ్, విస్తరణాధికారులు అమర్‌నాథ్‌రెడ్డి, శరత్‌కుమార్, ఎంపీఈవోలు ఉన్నారు.

విద్యుత్తు ఉద్యోగుల మధ్య వివాదం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: హిందూపురం గ్రామీణ విద్యుత్తు ఏడీ రామకృష్ణ, లేపాక్షి లైన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌నాయక్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయి. చిలమత్తూరు విద్యుత్తు ఉప కేంద్రంలో అనధికారికంగా ఒకరిని విధుల్లోకి తీసుకోవటంపై ఏడీఈ ఆగ్రహం వ్యక్తం చేయటంతో విభేదాలు మరింత ముదిరాయి. బుధవారం ఈ విషయంపై ఏడీఈ కార్యాలయంలో పరస్పరం వాగ్వాదానికి దిగటంతో గందరగోళం నెలకొంది. ఏడీఈకి న్యాయం చేయాలంటూ ఎస్సీ, ఎస్టీ నాయకులు డీఈ శేషగిరిరావు దృష్టికి తీసుకెళ్లటంతో పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామన్నారు.

సత్ప్రవర్తనతో మెలగండి



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ

హిందూపురం, న్యూస్‌టుడే: రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని హిందూపురం గ్రామీణ సీఐ రాజగోపాల్‌నాయుడు పేర్కొన్నారు. హిందూపురం సర్కిల్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం హిందూపురం గ్రామీణం, పరిగి, లేపాక్షి మండలాల్లో 23 మంది రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో వివాదాలు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. కౌన్సెలింగ్‌లో చిలమత్తూరు, పరిగి ఎస్ఐలు జమాల్‌బాషా, శరత్‌చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పఠన సామగ్రి పంపిణీ

సింగిరెడ్డిపల్లి(హిందూపురం అర్బన్), న్యూస్‌టుడే: సింగిరెడ్డిపల్లికి చెందిన, ప్రస్తుతం దుబాయ్‌లో స్థిరపడిన వరలక్ష్మీ బుధవారం సింగిరెడ్డిపల్లిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు, సంచులు, పలకలు; గ్రామంలోని వృద్ధులు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరలక్ష్మీ మాట్లాడుతూ స్వగ్రామంపై ఉన్న అభిమానంతో తనవంతు సాయం అందించినట్లు తెలిపారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు సుబ్రమణ్యాన్ని సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు గోవిందప్ప, నర్సారెడ్డి, ఉమాదేవి, సతీష్‌రెడ్డి, యువజన సేవా సంఘం సభ్యులు పురుషోత్తంరెడ్డి, కిషోర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



దాత అందించిన సంచులతో విద్యార్థులు

విధుల్లో నిర్లక్ష్యం తగదు

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణంలో తరచూ పలు సంఘటనలు చోటుచేసుకుంటున్నా బాధ్యతగా వ్యవహరించకపోవటంపై డీఐజీ ప్రభాకరరావు పట్టణ సీఐలు ఇదురుబాషా, మధుసూదన్‌లపై మండిపడ్డారు. పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఓ భూవివాదంలో తాను ఆదేశించినా స్పందించలేదని, భజన మందిరం ధ్వంసంపై ఉదయం వరకు సమాచారం రాకపోవటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వన్‌టౌన్ పరిధిలో రౌడీషీటర్లు ఎందరున్నారో ఆరాతీశారు. ఫిర్యాదులు చేసినా కేసులు నమోదు చేయకపోతే పోలీస్ శాఖపై నమ్మకం పోతుందన్నారు. వినాయక ఉత్సవాల ఏర్పాట్లు, నిమజ్జనానికి సంబంధించి పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను డీఎస్పీ కరీముల్లా షరీఫ్ వివరించారు. రాష్ట్ర సరిహద్దు, నేరాలపై నిఘా ఉంచి అప్రమత్తంగా ఉండాలని సీఐ రాజగోపాల్‌నాయుడుకు సూచించారు.

ముస్లీం మహిళలకు సామాజిక భద్రత

హిందూపురంఅర్బన్,న్యూస్‌టుడే: తలాక్‌ను సుప్రీం కోర్టు రద్దు చేయటం ముస్లీం మహిళలు సాధించిన విజయమని భాజపా మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి గీతాంజలి, పార్టీ నాయకురాలు పార్వతమ్మ, భాగ్యలక్ష్మీ తదితరులు తెలిపారు. బుధవారం తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ముస్లీం మహిళలకు మిఠాయిలు పంచారు. అనంతరం మాట్లాడుతూ తీర్పుతో ముస్లీం మహిళలకు సామాజిక భద్రత లభిస్తుందన్నారు.

మట్టి ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ



ప్రతిమలు అందిస్తున్న డీఎస్పీ

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: మట్టి ప్రతిమలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతాయని పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్ అన్నారు. బుధవారం స్థానిక ఒకటో పోలీస్‌స్టేషన్ ఆవరణలో పట్టణానికి చెందినవారికి మట్టితో తయారు చేసిన వినాయకులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ వినాయక చవితి సందర్భంగా మట్టివినాయకులను పూజించాలన్నారు. సమావేశంలో పట్టణ సీఐలు ఇదుర్‌బాషా, మధుభూషణ్, రాజగోపాలనాయుడు, పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు. పాంచజన్య పాఠశాల ఆవరణలో బుధవారం మట్టి ప్రతిమమలు తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి నందకుమార్, ఏవో భాస్కర్, ప్రధానోపాధ్యాయులు గాయిత్రి, సహప్రధానోపాధ్యాయులు విజయేంద్ర, శశికళ తదితరులు పాల్గొన్నారు. మట్టి ప్రతిమలు వినియోగించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ముద్దిరెడ్డిపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రగతిపథం యూత్ అసోషియేషన్, నానెప్పనగర్ ఆర్కిడ్ జూనియర్స్ ప్రీస్కూల్‌లో విద్యార్థులక మట్టిబొమ్మలు అందించారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, కో-ఆర్డినేటర్ గురుప్రసాద్, సంఘం ప్రతినిధి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణ కేంద్రాల్లో నమోదు తప్పనిసరి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో బాలలు, అనాథ పిల్లల సంరక్షణ కేంద్రాలను నిర్వహించే వారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జువెనైల్ సంక్షేమశాఖ పర్యవేక్షణ అధికారి రామసుబ్బారెడ్డి, బాలల రక్షణగృహాల అధికారిణి వెంకటేశ్వరి తెలిపారు. పట్టణంలోని రహమత్‌పూర్ కూడలిలో ఉన్న సత్యసాయి ప్రేమసదనాన్ని వారు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎందరు విద్యార్థులు ఉన్నారు, వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు, విద్యార్థతలు, దస్త్రాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. కేంద్రాల నమోదుకు అనంతపురం సమీపంలోని సోములదొడ్డిలో ఉన్న బాలల పరిశీలనగృహంలో సంప్రదించాలని సూచించారు. గతంలో స్త్రీశిశు సంక్షేమశాఖ ద్వారా అనుమతి పొందిన వారు కూడా తిరిగి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నాగలక్షి, సత్యసాయి ప్రేమసదనం అధ్యక్షుడు రామ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.




సత్యసాయి ప్రేమసదనంలో అధికారులు

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS





BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Agents for City correar & parcel servicess throughout all mandals in Anantapuram Dist.✆ 9177038600, 7095926557.

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారు చేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 95738 47145.

ప్లాస్టిక్ పరిశ్రమ: మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ప్రై॥, ✆ 95810 56712.

COMPUTER EDUCATION

Introduction Offer C, M.S.office, Web Technology, HTML, Any Course only 500/- Spoken English - 1500/- Mouse I Tech, Ph: 9966328889.

EDUCATION

SPOKEN ENGLISH

మీ ఇంట్లో ఉంటూ ప్రతిరోజు 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm). మీ ఇంట్లోనే హోమ్ ట్యూషన్ లేదా ఇన్స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు ✆ 9440741997. (sin: 2006)

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, BHANODAY (Old Name), S/o. Neeluri Pavan Kumar, D.No. 14/472, PRT Street, Dharmavaram, Ananthapuramu (Dist) AP. hereby Changed My Name as NEELURI BHANODAY (New Name). here after I shall be known by Neeluri Bhanoday for All Purpose. 8499849908.

I, HARICHARAN (Old Name), S/o. Neeluri Pavan Kumar, D.No. 14/472, PRT Street, Dharmavaram, Ananthapuram (Dist) AP. hereby Changed My Name was NEELURI HARICHARAN (New Name) here after I shall be known by Neeluri Haricharan for All Purpose. Ph: 8499849908.

PERSONAL INT. COURSES

TAILORING

మావద్ద మహిళలకు ఉచితంగా టైలరింగ్ నేర్పబడును. అన్నిరకాల డిజైన్లు జూకీ మిషన్ మీద ట్రైనింగ్ ఇవ్వబడును. త్రిభువన్ టెక్నాలజీస్, సం॥ R.కులశేఖర్, 9885991292.

REAL ESTATE

HOUSE FOR SALE

ATP కళ్యాణదుర్గం రోడ్డు జొన్నా ఐరన్‌మార్ట్ ఎదురుగా గల కాలనీల మధ్యలో 30', 25' వెడల్పు గల తారు రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌తో అన్ని సౌకర్యాలతో లే అవుట్‌లో 100% వాస్తుతో మోడ్రన్ Elevetionsతో కొత్తగా నిర్మించబడుతున్న 50 ఇండ్ల (Row Houses) గృహ సముదాయము. 9063552577, 9966146485.

అనంతపురం RTC బస్టాండుకు అతి సమీపంలో 2.5 సెంట్లలో 2 BHK హౌస్, 42 Lakhsకు కట్టించి ఇవ్వబడును. Only One ప్లాటు మాత్రమే కలదు. సంప్ర॥ 9966738330, 9949999621.

LAND FOR SALE

పాలసముద్రం 'X' రోడ్ దగ్గరలో High Way కి 2KM దూరంలో 4 ఎకరముల ల్యాండ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 8886136002

PLOT FOR SALE

DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, KIA మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్ర: 7676100009, www.royalprovince.com

JOBS

అనంతపురం పట్టణములో 3 స్టార్ హోటల్స్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, (కంప్యూటర్ ఆపరేటర్స్) సూపర్‌వైజర్స్, Ex-సర్వీస్‌మెన్, రూం బాయ్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్, వంట మనుషులు, పనిమనుషులు, సప్లయర్స్, లేబర్స్ స్త్రీ/పు అర్జెంటుగా కావలెను. Ph: 9550437944.

అనంతపురంలో సాయినగర్ 1వ క్రాస్‌లోని లక్ష్మి హాస్పిటల్ నందు పనిచేయుటకు సిస్టర్స్ కావలెను. జీతం అనుభవాన్ని బట్టి 5000 నుండి 8000 వరకు ఇవ్వబడును. Ph: 8142959115.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

మీజిల్లాలోని కంపెనీలలో వర్కు చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ: 17 వేలు OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th ఆపైన. 7097123055, 7097422984.

S.H.O.వైద్య సేవాసంస్థకు MLT/DMLT/B.Sc-MLT ల్యాబ్ టెక్నీషియన్స్, D/B/M ఫార్మశీ, M.Sc.బయో/మైక్రో/న్యూట్రీషియన్ చేసినవారు, కారుడ్రైవర్స్, తెలుగు D.T.P. ఆపరేటర్స్ కావలెను. జీతం. 8-15వేలు, ఉచిత నివాస వసతి. సంప్ర. S.H.O, 2/1, బ్రాడీపేట, గుంటూరు-2. ✆ 98483 91212

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన నిరుద్యోగులకు మంచి అవకాశం. పోస్టులు: హెవీ డ్రైవర్స్, అర్హత: హెవీ లైసెన్స్ (HGV). జీతం: బేసిక్ రూ. 17,600/- + ఇన్సెంటివ్ 1,000 to 10,000. Insurance: 2 Lakhs (Hospital), 10 Lakhs (Others) సంప్ర: Rivigo Services Pvt., Ltd., NH-44, గేట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా, కాశేపల్లి టోల్‌గేట్ దగ్గర, గుత్తి, అనంతపురము జిల్లా. ✆:95330 28778, 9164333367.

వినాయక మోటర్స్. (మహేంద్ర ట్రాక్టర్స్) హిందూపురం. బ్రాంచి నందు మడకశిర, గుడిబండ, అమరాపురం, రొళ్ళ, అగళి మరియు పెనుకొండ, రొద్దం మండలాల్లో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మార్కెట్ అనుభవం మరియు టూవీలర్ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సంప్ర: 9603347461.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్ కం॥ ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,000 + OT రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9550193895.

Wanted Experienced Primary School Lady Co-ordinator, Qualified Biology Teacher and Primary Maths Teacher's and Immidiatly Contact: Yasoda Concept School, DMM. 9391218899, 8328193827.

FACULTY / TEACHERS

Urgently required Fresh/ Experienced Female Graduates to Work in Chikkaballapur School, Interview at Chamarajpet, Banglore. Good Salary, Fluent in English. Call: 7815055559.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



నగదు ఏమైందో..!

- సాంకేతిక సమస్యతో సతమతం
- బ్యాంకు ఖాతాదారుల ఆందోళన



నగదు డిపాజిట్ కేంద్రం

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: ఖాతాదారులు సులువుగా లావాదేవీలు నిర్వహించేందుకు, దొంగనోట్ల చలామణి అరికట్టేందుకు బ్యాంకులు సీడీఎం యంత్రాలను ఏర్పాటు చేశాయి. ఉద్యోగ, వాణిజ్య వర్గాలను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ యాజమాన్యం క్యాష్ డిపాజిట్ యంత్రాలను జిల్లాలో 27 కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. 24 గంటలూ ఖాతాదారులకు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశారు. అయితే విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు ఇబ్బందులు నెలకొంటున్నాయి. జనరేటరు లేని కారణంగా నగదు యంత్రంలో ఇరుక్కుపోతోంది. దీంతో నగదు ఏమయిందో తెలియక ఖాతాదారులు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. ఇలాంటి సమయంలో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదు. వాస్తవంగా ఆయా కేంద్రాల్లో ఫిర్యాదుల కోసం ఫోన్‌నంబర్లను అందుబాటులో ఉంచాలి. కానీ ఎక్కడా సూచిక బోర్డులు కనిపించడం లేదు. బ్యాంకుల పని వేళల సమయంలో ఖాతాదారులు సంబంధిత అధికారులను కలిసే అవకాశం ఉంది. బ్యాంకులు మూసిన సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం

క్యాష్ డిపాజిట్ యంత్రాల ద్వారా నగదు లావాదేవీల సమయంలో సాంకేతిక సమస్య తలెత్తినా, నగదు ఇరుక్కుని పోయినా సంబంధిత శాఖ మేనేజరుకు ఫిర్యాదు చేయాలి. ఖాతాదారు పేరు, నగదు, ఖాతా సంఖ్య తదితర వివరాలను దరఖాస్తులో నమోదు చేసి మేనేజరుకు అందించాలి. ఫిర్యాదు అందిన వెంటనే సమస్యను పరిష్కరిస్తారు. అలాగే అన్ని క్యాష్ డిపాజిట్ కేంద్రాల్లో అధికారి పేరు, మొబైల్ నంబరుతో సూచిక బోర్డులను ఏర్పాటు చేయిస్తాం.

- శివకుమార్, ఆర్ఎం, ఎస్‌బీఐ

జడ్పీ సీఈవోగా స్వరూపారాణి

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: జడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి(సీఈవో)గా స్వరూపారాణిని నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జడ్పీ సీఈవో రామచంద్ర బదిలీపై తితిదేకు వెళ్లడంతో ఆస్థానం ఖాళీ ఏర్పడింది. దీంతో స్వరూపారాణిని నియమించారు. ఆమె గతంలో కర్నూలులో జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో)గా పని చేశారు. అక్కడి నుంచి శ్రీకాళహస్తిలోని పంచాయతీరాజ్ శిక్షణ కళాశాలకు వెళ్లారు.

పలు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేశామని పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య శశిధర్ తెలిపారు. బీటెక్ మూడో సంవత్సరం మొదటి సెమిస్టర్ సప్లిమెంటరీ, బీఫార్మసీ మొదటి సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. వివరాలు జేఎన్‌టీయూ వెబ్‌సైట్లో పొందుపరిచామన్నారు.



విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ఎస్పీ

పాఠశాలలను దత్తత తీసుకునేలా చూస్తాం

మొదినాబాదు (గుంతకల్లు), న్యూస్‌టుడే : జిల్లాలో మూరుమూల గ్రామాల్లో, పట్టణాల్లోని మురికివాడల్లోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలను ఎస్.ఐ.లు దత్తత తీసుకొని తీర్చిదిద్దేలా కృషిచేస్తామని ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని మొదినాబాదులో మున్సిపల్ ఉన్నత పాఠశాల అధ్వానంగా ఉండేది. ఒకటో పట్టణ ఎస్ఐ నగేష్‌బాబు దత్తత చేసుకొని రూ.7 లక్షలకు పైగా ఖర్చుపెట్టి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దారు. ఈ పాఠశాలను ఎస్పీ బుధవారం సందర్శించారు. అక్కడి వాతావరణాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఒక మురికివాడలో ఎస్ఐ పాఠశాలను ఇంత అందంగా తీర్చిదిద్దడం గర్వకారణమన్నారు. కాలనీకి చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు అదృష్టవంతులని అన్నారు. పాఠశాలను తీర్చిదిద్దిన ఎస్ఐను అభినందించారు. రోజూ సమయానికి పాఠశాలకు హాజరు అవుతున్న విద్యార్థులకు ఎస్పీ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డి.ఎస్.పి. శ్రీధర్‌రావు, సి.ఐ. రాజా, ఎస్.ఐ. నగేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భద్రతకు అధిక ప్రాధాన్యం



రైల్వేస్టేషన్ ఆవరణలో జీఎం తదితరులు

హిందూపురం అర్బన్: రైల్వే భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నైరుతి రైల్వే జనరల్ మేనేజర్ ఏకే గుప్తా తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ప్రత్యేకరైలులో పుట్టపర్తి నుంచి బెంగళూరు వెళ్తుతూ మార్గమధ్యంలో పెనుకొండ, మలగూరు రైల్వేస్టేషన్లు, బ్రాహ్మణపల్లి వంతెన ఏర్పాటు, కదిరి రైల్వేగేట్, హిందూపురం రైల్వేస్టేషన్లను పరిశీలించారు. భవనాల స్థితిగతులు, రిజర్వేషన్ కౌంటర్‌లో దస్త్రాలు, ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. స్టేషన్‌లో రైలు ఆగేచోట బోగీల నంబర్లు ప్రదర్శించే డిజిటల్ సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని జీఎంకు విన్నవించగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతినిధులు రాజశేఖర్, ప్రవీణ్‌కుమార్ తదితరులు జీఎంను కలిశారు. ఆర్టీవో కార్యాలయం వద్ద రైల్వేవంతెన కింద నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు అవస్థ పడుతున్నారని, వంతెన వద్ద విద్యుత్తు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందించారు. అనంతరం ఎస్ఆర్ఎంయూ ప్రతినిధులు శేఖర్, కిరణ్‌కుమార్, సోమప్ప, ఆనంద్, కనకరావు తదితరులు జీఎం గుప్త, డీఆర్ఎం సక్సేనాను పూలమాలతో సన్మానించారు. ట్రాక్‌మెన్‌లకు వెంటనే ఏకరూపదుస్తులు అందించాలని, పెనుకొండ, హిందూపురం, సత్యసాయి ప్రశాంతినిలయం రైల్వే స్టేషన్లలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ సిబ్బంది బిల్లులు మంజూరు చేయాలని విన్నవించారు. సీఈవో అశోక్‌గుప్త, డీపీవో హఫీజ్, మంజునాథ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎగ్‌వేత!


- అంగన్‌వాడీల్లో గుడ్లు లేవు
- సరఫరాలో తీవ్ర జాప్యం
- గుత్తేదారుల ఇష్టారాజ్యం
- స్పందించని సీడీపీఓలు

ఏ వారం.. ఏ రంగు

- ★ తొలి వారం- పసుపు పచ్చ
- ★ రెండో వారం- నీలం
- ★ మూడో వారం- ఆకుపచ్చ
- ★ నాలుగో వారం- ఎరుపు



గత నెల ఆఖరులో రెండు రంగులు ఒకేసారి సరఫరా



అనంత రాణినగర్‌లో ఓ కేంద్రంలో దుస్థితి ఇది

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల కొరత ఏర్పడింది. అత్యధిక ప్రాజెక్టుల పరిధిలో గుడ్ల నిల్వలు లేవు. గుత్తేదారులు సరఫరా చేయకపోవడమే కారణం. ఇంతటి దయనీయ దుస్థితి తలెత్తినా అధికారుల నుంచి స్పందన లేదు. క్షేత్ర స్థాయిలో సీడీపీవో, పర్యవేక్షకులు ఏమాత్రం నోరుమెదపలేదు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడి గుడ్లు ఇవ్వడం లేదు. అప్పుడొస్తాయి.. ఇప్పుడొస్తాయంటూ చెప్పడం తప్ప, సమస్యకు పరిష్కారం చూపలేదు. రెండు వారాల కిందట సరఫరా చేసిన గుడ్లలో అక్కడక్కడ కొన్ని ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువ కేంద్రాల్లో మూడు నాలుగు రోజులుగా పిల్లలు, గర్భిణులకు ఇవ్వడం లేదు. అమృతహస్తం పథకంలో కోడి గుడ్డే కీలకం. రోజూ ఒక్క పూట సంపూర్ణ భోజనం అందిస్తున్నామంటూ ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతోంది. కానీ ఐసీడీఎస్ యంత్రాంగం నిర్వాకంతో పౌష్టికాహారానికి కీలకంగా భావించే కోడిగుడ్డు లేదు. గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఏ ప్రాజెక్టులో సిబ్బందిని పలకరించినా రెండు మూడు రోజుల్లో కోడిగుడ్లు వస్తాయంటూ అని సమాధానం వస్తోంది.

- ★ ఐసీడీఎస్ ప్రాజెక్టులు: 17
- ★ అంగన్‌వాడీ కేంద్రాలు: 5126
- ★ 6 నెలల నుంచి 3 ఏళ్లలోపు పిల్లలు: 1,48,572
- ★ 3 నుంచి 6ఏళ్ల చిన్నారులు: 97,595
- ★ గర్భిణుల సంఖ్య: 36,736
- ★ బాలింతల సంఖ్య: 34,910

నెలకు 46.14 లక్షలు అవసరం

అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నామంటూ ప్రభుత్వం తరచూ చెబుతోంది. జిల్లాలో ఆ పరిస్థితి లేదు. ఎందుకంటే కోడిగుడ్ల కొరతే అందుకు కారణం. జిల్లా వ్యాప్తంగా ప్రతి నెలా 46.14 లక్షల గుడ్లు అవసరం. జిల్లాంతటా ఏడుగురు గుత్తేదారులు ఉన్నారు. ఒక్కొక్కరు రెండు నుంచి మూడు ప్రాజెక్టులను తీసుకున్నారు. ప్రతి వారం విధిగా సరఫరా చేయాలి. తాజాగా రెండు వారాలకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. ఈ ప్రకారం చూసినా నిర్దేశిత గడువు గడిచి పోయింది. నిల్వలు ఖాళీ అయ్యాయి. మొత్తం 46.14 లక్షల గుడ్లల్లో గర్భిణులకు 9.55 లక్షలు, బాలింతలకు 9.08 లక్షలు, 3ఏళ్లలోపు పిల్లలకు 11.89 లక్షలు, 3-6ఏళ్లలోపు వారికి 15.62 లక్షలు అందజేయాల్సి ఉంది. గర్భిణి, బాలింతలకు రోజూ ఒకటి ఇవ్వాలి. 3ఏళ్లలోపు వారికి నెలకు ఎనిమిది, మూడు నుంచి ఆరేళ్లలోపు వారికి నెలకు 16 చొప్పున ఇవ్వాలి. వీరికే కాకుండా కౌమార బాలికలకు కూడా కోడిగుడ్లు అందజేయాలి.

సరఫరాలో జాప్యం...

కోడిగుడ్లు నల్లబజారుకు తరలి పోతున్నాయన్న ఉద్దేశంతో వారానికి ఒక రంగు ముద్రించిన సరఫరా చేస్తున్నారు. అక్రమాలకు కళ్లెం వేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు. తొలి వారం పసుపు పచ్చ రంగు, రెండో వారంలో నీలం, మూడో వారంలో ఆకుపచ్చ, నాలుగో వారంలో ఎరుపు రంగు ముద్ర కల్గిన గుడ్లను సరఫరా చేయాలి. టెండర్ల నిబంధనల ప్రకారం ప్రతి వారమూ అంగన్‌వాడీ కేంద్రాలకు చేరవేయాలి. ఈ నిబంధనలను గుత్తేదారులు ధిక్కరించారు. ఇప్పటికే అనంత నగరంలో చాలా కేంద్రాల్లో తీవ్ర కొరత ఏర్పడింది. అక్కడక్కడ ఒకటి రెండు రోజులకు మాత్రమే సరిపోతాయి. శింగనమలకు ఈనెల 2న సరఫరా చేశారు. 15వ తేదీ నాటికి నిల్వలు ఉండాలి. ఇప్పటికీ సరఫరా కాలేదు. తాడిపత్రి, గుత్తి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, కణేకల్లు తదితర ప్రాజెక్టు పరిధిలో సరఫరా కాలేదు. కేవలం అన్నం మాత్రం వడ్డించి పంపిస్తున్నారు. అమృతహస్తం పథకాన్ని అభాసుపాలు చేస్తున్నారు.

కొరత రాకుండా చూస్తాం

- కృష్ణకుమారి, ఇన్‌ఛార్జి పీడీ, ఐసీడీఎస్

కోడిగుడ్ల కొరత ఉన్నట్లు ఇప్పటి దాకా నా దృష్టికి రాలేదు. ఇటీవల చాలా కేంద్రాలను తిరిగా. ఎక్కడా ఆ సమస్య కనిపించలేదు. అయినా మరోసారి సీడీపీఓలతో మాట్లాడతాను. క్రమంగా గుడ్లను సరఫరా చేయాల్సిందే. ఎక్కడా కొరత రాకుండా చూస్తాం.

శింగనమల చెరువులో గణేశ నిమజ్జనం?

ఒకటి, రెండు రోజుల్లో నిర్ణయం



శింగనమల చెరువు (పాత చిత్రం)

ఈనాడు, అనంతపురం: అనంతపురంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రతిష్ఠించే గణేశ్ విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలనే సమస్యకు అధికారులు ఎట్టకేలకు పరిష్కారం కనుగొన్నారు. నగరానికి కొంత దూరంలో ఉన్న శింగనమల చెరువులో నిమజ్జనం జరిపించాలని భావిస్తున్నారు. ఇది మినహా మరో ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడంతో ఒకటి, రెండు రోజుల్లో దీనిపై అధికారికంగా ప్రకటించనున్నారు.

వర్షాభావంతో తుంగభద్ర జలాశయానికి ఆశించిన స్థాయిలో నీరు రాకపోవడం, ఆ జలాశయం నుంచి జిల్లాకు వచ్చే ఎగువ కాల్వకు (హెచ్చెల్సీ) ఇంకా నీరు విడుదల చేయని సంగతి తెలిసిందే. మరోవైపు ఏటా అనంతపురం నగరంతోపాటు, శింగనమల నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కూడా హెచ్చెల్సీ కాల్వలో (మధ్యపెన్నార్ దక్షిణ కాల్వ) గణేశ్ నిమజ్జనం చేస్తుంటారు. ఈసారి ఈ కాల్వకు ఇప్పుడప్పుడే నీరొచ్చే పరిస్థితి లేదు. తుంగభద్ర జలాశయం నుంచి ఈ నెలాఖరుకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. అంటే ఆ తర్వాత మరో రెండు, మూడు వారాలు దాటితేగానీ దక్షిణ కాల్వకు నీరు రాదని హెచ్చెల్సీ ఇంజినీర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గణేశ్ నిమజ్జనం ఎక్కడ చేయాలనేది ప్రశ్నార్థకంగా మారింది. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఇటీవల హెచ్చెల్సీ ఇంజినీర్లను కలవగా.. పెన్నఅహోబిలం సమతుల జలాశయంలో (పీఏబీఆర్) మట్టితో చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తే తమకు అభ్యంతరం ఉండదని చెప్పినట్లు తెలిసింది. అయితే అనంతపురం నగరం నుంచి పీఏబీఆర్ చాలా దూరం ఉండటంతోపాటు, భారీ విగ్రహాలు మట్టితో చేసినవి కాకపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టారు.

శింగనమల చెరువే దిక్కు...

పోలీసులు, నగరపాలిక అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి ప్రత్యామ్నాయంగా గణేశ్ నిమజ్జనానికి శింగనమల చెరువును ప్రాథమికంగా ఎంపిక చేశారు. ఆయా అధికారులు బుధవారం సాయంత్రం ఈ చెరువును పరిశీలించారు. అందులో నీరుండటంతో అక్కడ నిమజ్జనం చేయవచ్చని నిర్ణయానికి వచ్చారు. అనంతపురం నగరంతోపాటు, బుక్కరాయసముద్రం, శింగనమల, నార్పల, గార్లదిన్నె మండలాల్లోని గ్రామాల్లో ఏర్పాటు చేసే విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేయించేలా చూడనున్నారు. అనంతపురం నగరం మినహా, చుట్టుపక్కల మండలాల్లో విగ్రహాలను దాదాపుగా మూడో రోజు (27న) నిమజ్జనం చేసేలా ఇప్పటికే ఆదేశించారు. అనంతపురం నగరంలో ఏర్పాటు చేసే విగ్రహాలను ఐదో రోజు (29న) నిమజ్జనం చేయనున్నారు. ఇవన్నీ కూడా శింగనమల చెరువుకే తీసుకెళ్లనున్నారు. ఈ చెరువును ప్రాథమికంగా ఎంపిక చేయగా, ఆయా శాఖల అధికారులు. . ఉత్సవ కమిటీ, శింగనమల ప్రాంతం వారితో మాట్లాడి అధికారికంగా ప్రకటించనున్నారు. అనంతపురం నగరం తాడిపత్రి రోడ్డులో ఉన్న శింగనమల చెరువుకు వెళ్లాలంటే 20 కి.మీ ప్రయాణించాల్సి ఉంటుంది. దీంతో అనంతపురం పరిధిలో ఊరేగింపు జరిగిన తర్వాత, విగ్రహాలను ఆయా వాహనాల్లో చెరువు వద్దకు తరలించి నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు.

'గన్' దరగోళం!

(మొదటి పేజీ తరువాయి) తరుణం కూడా వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా మొత్తమ్మీద తుపాకులు ఎక్కడ ఉన్నాయనేది పరిశీలించనున్నారు.

డిపాజిట్‌దారులు ఏరీ?...

జిల్లాలో ఇప్పటి వరకు 972 మందికి తుపాకుల లైసెన్సులు జారీ అయ్యాయి. అయితే ప్రస్తుతం 251 మంది వద్ద మాత్రమే తుపాకులు ఉన్నాయి. అత్యధికంగా 721 తుపాకులు ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) విభాగం వద్ద డిపాజిట్ చేసి ఉన్నాయి. వీటిలో ఎక్కువ తుపాకులు చాలా రోజులుగా డిపాజిట్‌లోనే ఉన్నాయి. వాటి లైసెన్సుదారులు.. తమ తుపాకులు కావాలంటూ రావడం లేదు. దీనిపై ఇంత వరకు పోలీసు అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. కొత్త ఎస్పీ అశోక్‌కుమార్ తుపాకులు, వాటి లైసెన్సుదారుల లెక్క తేల్చడంపై దృష్టిపెట్టారు. ఆయా తుపాకుల లైసెన్సుదారులు ఏమయ్యారు? అసలు తుపాకులు ఎందుకు తీసుకోవడం లేదు? వారిలో ఎంత మంది బతికి ఉన్నారనేది పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆయా వ్యక్తుల జాబితా ఆధారంగా వివరాలు పరిశీలిస్తున్నారు. లైసెన్సుదారులు ఏయే ప్రాంతాల్లో ఉన్నారో తెలుసుకొని వారితో మాట్లాడనున్నారు. ఇందులో ఎవరైనా చనిపోయి ఉంటే, వారి లైసెన్సులు రద్దు చేయాలని భావిస్తున్నారు. ఇలా చనిపోయిన వారి తుపాకులు డిపాజిట్‌లో ఉంటే, వాటిని ఉన్నతాధికారులకు తెలియజేసి వేలం వేయనున్నారు.

లైసెన్సుదారుల వద్దనే ఉన్నాయా..

మరోవైపు జిల్లాలో 251 మంది వద్ద అనుమతులు ఉన్న తుపాకులు ఉన్నట్లు లెక్కతేల్చారు. దీంతో ఆయా లైసెన్సుదారుల వద్దే తుపాకులు ఉన్నాయా? లేదా? అనేది పోలీసులు పరిశీలించనున్నారు. తుపాకులు వారి వద్దే ఉన్నాయా? ఇంకెవరికైనా ఇచ్చారా? అనేది పరిశీలించనున్నారు. అందుకే పోలీస్‌స్టేషన్లవారీగా తుపాకుల లైసెన్సులు ఉన్న వారితో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహణ ఆరంభించారు. ఆయా లైసెన్సుదారులంతా తప్పనిసరిగా ఈ సమావేశాలకు హాజరయ్యేలా చూస్తున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ సబ్‌డివిజన్ల పరిధిలో కౌన్సిలింగ్‌లన్నీ పూర్తిచేసి ఎస్పీకి నివేదిక ఇవ్వనున్నారు. ఆ తర్వాత జిల్లాలో లైసెన్సుదారుల్లో ఎంత మంది ఉన్నారు? తుపాకులు కలిగి ఉన్న వారందరి వద్దా అవి ఉన్నాయా? లేదా? అనేది లెక్కతేలనుంది. వీటిలో ఏవైనా తేడాలుంటే సంబంధిత లైసెన్సుదారులపై చర్యలు తీసుకోనున్నారు.

దుర్వినియోగానికి తావొద్దనే

- అశోక్‌కుమార్, ఎస్పీ

కేవలం ఎన్నికల సమయంలోనే తుపాకుల సంగతి చూడకుండా.. మధ్యలో కూడా వీటిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే.. లైసెన్సుదారులు వీటిని దుర్వినియోగం చేసే అవకాశం ఉండదు. అందుకే ఇపుడు వీటి తనిఖీలు జరుపుతున్నాం.

విలువల పునాది.. భవితకు నాంది!



ప్రాథమిక స్థాయి నుంచే జీవిత పాఠం

చిన్నవయసులోనే పిల్లలు శ్రద్ధగా వింటారు. ఆ సమయంలోనే విలువల విద్యను నేర్పాల్సిన అవసరం ఉంది. 5- 25 ఏళ్ల మధ్య వయసు వారీగా పిల్లలకు మంచి లక్షణాలు నేర్పిస్తే.. వారి భవితకు మార్గం ఏర్పడుతుంది. పిల్లల్లో మానవతా విలువలు పెంచడానికి ఇంటర్, డిగ్రీలో ప్రత్యేకంగా పాఠ్యాంశాలు అందిస్తున్నారు. ఇందుకు 50 మార్కులను సైతం కేటాయించారు. ప్రాథమిక స్థాయిలో కథల రూపంలో విలువలు బోధిస్తున్నారు. అలాగే మిగతా వయసుల వారిపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది.

'గుజరాత్‌లో రూ.ఆరువేల కోట్ల వ్యాపారానికి అధిపతి అయిన ఓ నగల వ్యాపారి తన కుమారుడి చేతిలో రూ.500 ఉంచి హైదరాబాద్‌కు పంపించేశారు. డబ్బు తలకెక్కకుండా తన కుమారుడికి జీవిత పాఠాలు నేర్పాలన్నదే ఆయన ఉద్దేశం. అందుకు తగట్టుగానే ఆ యువకుడు నెల రోజులపాటు మురికివాడల్లో నివసించాడు. రిక్షా కార్మికులతో కలిసి జీవించాడు'.

తల్లిదండ్రులు మేల్కోరేం..

కార్పొరేట్ సంస్కృతితో విద్యార్థులు రోబోల్లా తయారవుతున్నారు. వారిలో చైతన్యం నింపడం లేదు. దైనందిన జీవితంలో వ్యక్తి ఎలా మెలగాలి.. ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం లేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండటంతో తల్లి, తండ్రి, గురువు, దైవం, పెద్దల పట్ల గౌరవం, భక్తి భావం ఉండేది. ప్రస్తుతం ఆ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. తల్లిదండ్రులు చెరొక చరవాణి తీసుకుని బిజీగా గడుపుతున్నారు. పిల్లల ఆలనాపాలనా మరిచిపోతున్నారు. అందుకే దేశ భవిష్యత్తును శాసించాల్సిన యువత పెడదోవ పడుతోంది.

సమాజంపై చైతన్యం అవసరం

పరిపూర్ణ వికాసం



వ్యక్తిగతం, కుటుంబం, సమాజం, ప్రకృతి పరంగా తనవంతు బాధ్యతలు నిర్వర్తిస్తే పరిపూర్ణత సాధించినట్లే. మనసు, శరీరం తన అదుపులో ఉంచుకోవాలి. తద్వారా మంచి నడవడిక అలవడుతుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఉంటే విలువలు పెరుగుతాయి. ప్రకృతిని ప్రేమించాలి. పుట్టిన రోజు, శుభకార్యాలకు కచ్చితంగా ఓ మొక్క నాటాలి. ప్రకృతి వనరులను కాపాడాలి. నీటి వనరులను సంరక్షించాలి. జిల్లా వంటి కరవు ప్రాంతంలో పచ్చదనం పెంచాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

యువతను సన్మార్గంలో నడిపిద్దాం

భవనం పదికాలాలపాటు మన్నికగా ఉండాలంటే పునాది గట్టిగా ఉండాలి. మనిషి ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే బాల్యాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలి. జీవిత పాఠాలు, విలువలు నేర్పాలి. మనం ఎంతటి స్థాయిలో ఉన్నా పిల్లలకు విలువలు నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 'మొక్కై వంగనిది మానై వంగునా' అని మన పెద్దలు ఏనాడో చెప్పారు. పోటీ ప్రపంచంతో పరిగెత్తాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో వదిలి.. కేవలం చదువుకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. సమాజం, విలువలు గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే కొందరు యువత చెడుమార్గంలో నడుస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పిల్లలు పెడదోవ పట్టకుండా.. వారిని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అటు ఉపాధ్యాయులు, ఇటు తల్లిదండ్రులపైనా ఉంది.

- న్యూస్‌టుడే, అనంతపురం విద్య

అతి గారాబం.. ప్రమాదకరం



పిల్లలు ముచ్చట పడ్డారనో.. మరో కారణం చేతనో తల్లిదండ్రులు గారాబం చేస్తున్నారు. వారి వయస్సుకు మించి వాహనాలు కొనిస్తున్నారు. ఇటీవల అనంతపురంలో ఓ ఇంజినీరింగ్ కుర్రాడు చెవిలో ఇయర్ ఫోన్ పెట్టుకుని రైల్వే ట్రాక్‌ను దాటుతుండగా.. రైలు వచ్చి ఢీకొంది. దీంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఇయర్‌ఫోన్ వల్లే యువకుడు రైలు వస్తున్న శబ్దం వినలేకపోయాడు. రహదారి ప్రమాదాల్లో ఎక్కువగా యువతే మృతి చెందుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అమెరికాలో ఓ వృద్ధుడు రోడ్డు దాటుతుంటే.. అటు ఇటు వందలాది వాహనాలు ఆగిపోవాల్సిందే. వృద్ధుడు రోడ్డు దాటేవరకు ఒక్క వాహనం కూడా ముందుకు కదలదు. అలాంటి క్రమశిక్షణ అందరిలోనూ రావాలి.

స్పందించే గుణం ఉండాలి



సమాజం తనకు ఏమి ఇచ్చిందని ప్రశ్నించడం కంటే.. సమాజానికి మనం ఏం చేశామన్నదే ముఖ్యం. సమాజంపై స్పష్టమైన అవగాహన ఉండాలి. వెంటనే స్పందించే గుణం అలవడాలి. నలుగురు మిత్రులు కలిసి చేతులు కలిపి ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. స్వచ్ఛభారత్‌కు ఊతమివ్వాలి... అయితే ఎంతమందిలో చైతన్యం ఉందన్నదే ప్రశ్నార్థకం. అరటి తొక్కను చెత్తబుట్టలో వేయడం నైతికత. దాన్ని రోడ్డుపై వేసే వారెందరో.

ఆ సంస్కృతి మనకొద్దు

తోటి వారిని ఇబ్బంది పెట్టడం మన సంస్కృతి కాదు. కానీ నేటి యువత విష సంస్కృతికి అలవాటు పడుతున్నారు. కొత్త పరిచయం పేరుతో హద్దులు మీరుతున్నారు. మహిళలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. జిల్లాలో ఇలాంటి కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నాయి. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికి వాడుకోవాలి. చెడుకు ఉపయోగిస్తే జీవితాన్ని నాశనం చేసుకున్నట్లే.



సేవలతో తరిద్దాం

సేవ అంటే ఎన్‌ఎస్ఎస్, ఎన్‌సీసీ మాత్రమే కాదు. పేదలు, అభాగ్యులను ఎప్పటికప్పుడు ఆదుకోవాలి. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయాలి. జిల్లాలో ఎస్కేయూ, జేఎన్‌టీయూతో పాటు పలు విద్యాసంస్థల్లో ఎస్‌సీసీ విభాగం ఉంది. ఇక ఎన్ఎస్ఎస్‌లో ఇంటర్ మొదలుకొని డిగ్రీ వరకు 10వేల మంది విద్యార్థులు భాగస్వాములు అవుతున్నారు. వీటిల్లో ఉన్న యువతలో సేవాభావం పెంపొందిస్తున్నారు. ఇతరులు కూడా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంది.



సంప్రదాయాలు కాపాడదాం



విదేశీ పోకడలు, పోటీ ప్రపంచం, చరవాణి రాకతో మన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి. ఈక్రమంలో విద్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. పుట్టిన రోజు, వివాహ దినోత్సవం తదితర వేడుకలకు సంబంధించి సెల్‌ఫోన్‌లో సంక్షిప్త సందేశం పంపడం అలవాటుగా మారింది. కలిసి మాట్లాడుకోవడం, కలిసి భోజనం చేయడం, క్షేమ సమాచారాలు తెలుసుకుంటే ఆప్యాయత, అనురాగాలు పెరుగుతాయి.

విద్యలోనే అంతర్భాగం కావాలి



కేవలం మార్కులు, ఉత్తీర్ణత కోసమే కాదు. చదువు సంస్కారం, పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దేలా ఉండాలి. పూర్వ కాలంలో ఆశ్రమ పాఠశాలల్లో విద్యతో పాటు సమాజం, మహిళల పట్ల ఎలా ఉండాలో నేర్పి పరిపూర్ణులుగా తీర్చిదిద్దేవారు. ప్రాథమిక స్థాయి నుంచే విలువలకు పునాది వేయాలి. చరవాణిలో పిల్లలు ఏం చూస్తున్నారో గమనించాలి. గురువులు ఏది తప్పు, ఏది మంచి అన్నది విడమరచి చెప్పాలి.

- సుదర్శనరావు, సీనియర్ ఆచార్యులు

మానవ సంబంధాలు పెరగాలి



యువతలో మానవ సంబంధాలు పెంచాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలను ఇతరులతో సరి పోల్చకూడదు. మన నడవడిక, మాట్లాడే విధానం పిల్లలపై ప్రభావం చూపుతుంది. మార్కులు తెచ్చేలా పెంచకూడదు. మానవ సంబంధాలు, కుటుంబ విలువలు నేర్పాలి. పిల్లలను సన్మార్గంలో పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనా ఉంది.

- నీలం రమేష్‌రెడ్డి, డిగ్రీ అధ్యాపకులు

ఉత్తమ నిర్ణయం.. ఉజ్వల ఫలితం

- ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్యోగుల పిల్లలు
- కేసీజీహెచ్‌ఎస్‌కు పెరుగుతున్న ప్రతిష్ట



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం

ఆ ఉద్యోగుల విలువైన నిర్ణయం.. ప్రభుత్వ బడిని బలోపేతం చేసింది. విద్యార్థులకు బంగారు భవితను అందిస్తోంది. మహానుభావులెందరో ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారు. నిష్ణాతులైన బోధకులు.. ఉచిత సదుపాయాలు.. వినియోగించుకుంటే చదువు భారమేమీ కాదు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని వర్గాల ప్రజలు తమ పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించేందుకే ఆసక్తి చూపుతున్నారు. చదువుల మాట దేవుడెరుగు ప్రేమ, ఆప్యాయతలకు దూరమవుతున్నారు. చక్కటి వాతావరణం, నాణ్యమైన విద్య అందించే పాఠశాలలు స్థానికంగానూ ఉన్నాయి. పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలను చదివిస్తున్నారు. మరి కొంత మంది ఉపాధ్యాయులు వారి పిల్లలను వారి పాఠశాలలోనే చేర్చుకుని చదివించుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



పెరిగిన ఆదరణ

కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కేసీజీహెచ్‌ఎస్)కు రోజు రోజుకు ఆదరణ పెరుగుతోంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విస్తరిస్తున్నా.. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఏమాత్రం తగ్గడంలేదు. ఉపాధ్యాయులు, అధ్యాపకుల పిల్లలు 40 మంది, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ధనవంతుల పిల్లలు 60మందికి పైగా ఆ పాఠశాలలో చదువుతుండటం విశేషం. డబ్బుంది, ఉద్యోగ హోదా పెద్దదే.. అయినా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపుతున్నారు. ఆ పాఠశాల పాటిస్తున్న విద్యా ప్రమాణాల వల్లే ఆదరణ పెరుగుతోంది. 1937సంవత్సరంలో పట్టణంలో ప్రారంభమైన ఆ పాఠశాల దిన దినాభివృద్ధి చెందింది. విద్య, క్రీడా రంగాల్లో రాణిస్తోంది. కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1300మంది విద్యార్థులు చదువుతున్నారు. జిల్లాలోనే విద్యార్థులు అత్యధిక సంఖ్యలో చదువుతున్న ఏకైక పాఠశాల ఇది. చదువుతో పాటూ ఆటలు, పలు వైజ్ఞానిక ప్రదర్శనలోనూ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. ఏటా కనీసం ఐదుగురు క్రీడాకారులు జాతీయ స్థాయికి వెళ్తున్నారు. పదిలో ఏటా 75శాతానికి పైగా ఉతీర్ణత సాధిస్తున్నారు. కనీసం ఇద్దరు విద్యార్థులు పది పాయింట్లు సాధిస్తున్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో చాలా మంది ఉపాధ్యాయులు ఇక్కడి నుంచి బదిలీ అయ్యారు. పూర్తిస్థాయిలో పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయిస్తే మరింత మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

విద్యాబోధన బాగుంది



మా నాన్న పేరు రామ్మోహన్ కొత్తూరు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. విద్యాబోధన బాగుండటంతో మానాన్న ఇక్కడే చేర్చారు. ఇక్కడి వాతావణం, ఉపాధ్యాయుల బోధన ఎంతో బాగుంది. మధ్యాహ్న భోజనం కూడా బాగుంటుంది.

- జీవన్‌కల్యాణ్, పదో తరగతి

క్రీడలతో ప్రత్యేక గుర్తింపు



క్రీడల్లో మంచి తర్ఫీదు ఇస్తున్నారు. ఏటా తమ పాఠశాలకు క్రీడలకు సంబంధించి ఏదో ఒక గుర్తింపు ఉంటుంది. మా నాన్న ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఈ పాఠశాలలో విద్యా బోధన బాగుందని ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న నన్ను అక్కడ మాన్పించి ఎనిమిదో తరగతిలో ఇక్కడ చేర్చారు.

- సాయిప్రియ, పదో తరగతి

బండి మూరెడు.. బిందెలు బోలెడు!

చిన్న వాహనాలు కూడా పరిమితికి మించిన లోడుతో ప్రమాదాలకు ఆస్కారం ఇచ్చేలా ప్రయాణాలు సాగిస్తున్నాయి. వాహన సామర్థ్యానికి మించి రెండు వేల బిందెలను ఒకదానిపై మరొకటి ఏర్పాటుచేసుకుని ఇలా వెళుతున్నాయి. వాహనం వెళ్లేటప్పుడు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. గట్టిగా గాలి వీచినా వాహనంలో అధిక లోడు కారణంగా ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉంది. కనగానపల్లి మండలంలోని మామిళ్లపల్లిలో కనిపించిన ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

- న్యూస్‌టుడే, కనగానపల్లి

క్లిక్... క్లిక్



వాహనంలో తీసుకువెళుతున్న బిందెలు

దాతల సహకారం.. కల సాకారం

- పచ్చదనంలో తాడిపత్రి పురపాలకం మేటి
- సుందర పట్టణంగా మార్పు



కూడలిలో డివైడర్లపై పక్షుల చిత్రాలు

డివైడర్లకు రంగులు

తాడిపత్రి పట్టణంలోని అన్ని డివైడర్లకు పలు రకాల ఆకర్షణీయమైన చిత్రాలతో రంగులు వేస్తున్నారు. దుకాణాదాల ఎదుట ఉన్న డివైడర్లకు దుకాణదారులే రంగులు వేయించేలా చర్యలు తీసుకున్నారు. సీబీ రోడ్డులోని సాయితేజ సినిమా హాలు నుంచి రంగులద్దకం ప్రారంభించారు. ప్రస్తుతం తహసీల్దారు కార్యాలయం వరకు ఉన్న డివైడర్లు అందరినీ ఆకర్షిస్తున్నాయి. చుక్కలూరు రోడ్డు, పోలీసు స్టేషన్ కూడలి, యల్లనూరు కూడలిలో పక్షులు, పలు రకాల చిత్రాలకు ఆకర్షణీయంగా రంగులద్దారు. దీంతో ఆయా కూడళ్లలో రంగుల హరివిల్లు వాలినట్లుంది.

తాడిపత్రి పట్టణంలోకి అడుగు పెట్టగానే పచ్చని వాతావరణం.. చల్లటి గాలి.. ఇదంతా చూడగానే మనసు పులకిస్తుంది. మరో అడుగు ముందుకు వేయగానే రంగురంగుల చిత్రాలు రోడ్డు పొడువునా.. ఆహ్వానం పలుకుతాయి. పచ్చటి వాతావరణం.. రంగుల రహదారుల మధ్య పట్టణంలోని దారుల వెంట వెళ్తుంటే.. ఆ అనుభూతి ఎలా ఉంటుందో ఎలా ఉంటోందో ఊహించుకోండి. ఇదెక్కడో పెద్దపెద్ద నగరాల్లో కాదు.. సాగర తీరం అంతకన్నా కాదు. జిల్లాలో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్న తాడిపత్రి పట్టణంలోనే. అధికారులు, ప్రజాప్రతినిధుల చొరవతో దాతల సహకారంతో పట్టణం రంగులు, పచ్చదనం సంతరించుకుంది.

- న్యూస్‌టుడే తాడిపత్రి పట్టణం

దుకాణం ఎదుట మొక్క తప్పనిసరి

పట్టణంలో ప్రతి దుకాణం ఎదుట మొక్క తప్పనిసరిగా ఉండాలని అధికారులు ఆంక్షలు విధించారు. దీంతో పట్టణంలో ఏ దుకాణం ఎదుట చూసినా.. పొదు వాటి మొక్క కనబడుతుంది. మొదట్లో దుకాణదారులు ఆసక్తి చూపినా ప్రస్తుతం మొక్కలు పెంచేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పలువురు వ్యాపారులు మొక్కలను ఉచితంగా అందించడంతో దుకాణాదారులు వాటిని సంరక్షిస్తూ పెంచుకుంటున్నారు. ఎక్కడైనా దుకాణం ఎదుట మొక్క చనిపోతే వెంటనే దాని స్థానంలో మరో మొక్క ఉంటుంది. లేదంటే పురపాలక అధికారులు చర్యలు తీసుకుంటారు. అంతేకాకుండా తమ దుకాణం ఎదుట ఉన్న డివైడర్‌పై మొక్కలకూ వారే బాధ్యత వహించాలని, పోస్టర్లు అంటించకుండా చూడాలని అధికారులు సూచించారు.



పోలీస్‌స్టేషన్ కూడలిలో దుకాణాల ఎదుట మొక్కలు

దుకాణదారుల భాగస్వామ్యం మంచిదే



తాడిపత్రి పురపాలిక అభివృద్ధిలో దుకాణాదారులను భాగస్వామ్యం చేయడం మంచి పరిణామమే. తమ ఇళ్ల ఎదుట ఉన్న మొక్కలు, డివైడర్‌పై బాధ్యత పెరుగుతుంది. అంతేకాకుండా పట్టణమూ ఆహ్లాదంగా మారుతుంది. పురపాలక అధికారులూ ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నారు. కొత్తవారు పట్టణానికి వస్తే ప్రత్యేకంగా చూస్తున్నారు.

- అబ్దుల్, యువకుడు, రమేష్‌రెడ్డి కాలనీ

మేమే రంగులు వేయిస్తున్నాం



మా పాఠశాలల ముందున్న డివైడర్లకు మేమే రంగులను వేయిస్తున్నాం. పాఠశాలలో, డివైడర్‌పై ఉన్న మొక్కలను సంరక్షించేందుకు విద్యార్థులనూ బాధ్యులను చేస్తున్నాం. మొక్కలు పెంచాలని ర్యాలీలు, మొక్కల పంపిణీ కార్యక్రమాలనూ నిర్వహిస్తున్నాం. మున్సిపల్ అధికారులు చేపట్టిన ఈ సుందరీకరణ కార్యక్రమంతో తాడిపత్రి మున్సిపాలిటీ ఆదర్శంగా నిలుస్తుంది.

- నాగవీరారెడ్డి, ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు



16వేల పూల మొక్కలతో సుందరీకణ

అమృత్ పథకం ద్వారా తాడిపత్రి పట్టణంలో 16వేల రంగురంగుల పూల మొక్కలతో సుందరీకరణకు అధికారులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే డివైడర్లపై పచ్చని మొక్కలు ఉన్నాయి. వాటి మధ్య రంగురంగుల పూలమొక్కలు ఉంటే మరింత అందంగా కనిపిస్తుంది. సీబీ రోడ్డు, పోలీసు స్టేషన్ కూడలి, యల్లనూరు రోడ్డు, నంద్యాల రోడ్లలో ఉన్న డివైడర్లపై రంగురంగు పూల మొక్కలు నాటారు. పురపాలక నిధులతో మరో నాలుగు వేల పూల మొక్కలు తెప్పిస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం



పట్టణ ప్రజలంతా తమ భాగస్వామ్యం అందిస్తేనే తాడిపత్రి పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రూ. 10లక్షలు విలువ చేసే డివైడర్లకు రంగులు వేసే పనిని ఆయా దుకాణాదారులు, పాఠశాలల యాజమాన్యం, వ్యాపారులతో వేయిస్తున్నాం. దీంతో డివైడర్లు సంరక్షించడమే కాకుండా పరిశుభ్రంగా కూడా ఉంటాయనే ఈ పద్ధతిని అవలంబిస్తున్నాం. అంతేకాకుండా పట్టణంలో డివైడర్లపై 20వేల మొక్కలు నాటుతున్నాం.

- శివరామకృష్ణ, మున్సిపల్ కమిషనర్



డి.ఆర్.ఎం. కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న గుత్తేదారులు

న్యాయం జరిగేదాకా పనులు చేయం

గుంతకల్లులో రైల్వే గుత్తేదారుల ఆందోళన

గుంతకల్లు రైల్వే, న్యూస్‌టుడే : తాము న్యాయమైన డిమాండు కోసం ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తోందని అఖిలభారత రైల్వే గుత్తేదారుల సంఘం జాతీయ కార్యవర్గసభ్యుడు సురేష్ పేర్కొన్నారు. డివిజన్‌లోని రైల్వే గుత్తేదారులు బుధవారం నిరసన ప్రదర్శనతో పాటు డి.ఆర్.ఎం. కార్యాలయం ముందు ధర్నా చేశారు. కార్యక్రమంలో సురేష్ మాట్లాడారు. ప్రభుత్వం జులై నెలనుంచి జి.ఎస్.టి.ని అమలు చేస్తోందని, అంతకుముందు గుత్తేదారులు 5 శాతం పన్ను మాత్రమే చెల్లించేవారమని చెప్పారు. అయితే పాతపనులకు కూడా జి.ఎస్.టి.ని 18 శాతం చెల్లించాలనడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. జులై నెలకు ముందు వేసిన టెండర్లకు జి.ఎస్.టి.ని మినహాయించాలని కోరుతున్నామన్నారు. ప్రయాణికుల భద్రత గురించి ఉన్నతాధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం శోచనీయమని తెలిపారు. గుత్తేదారులు రైల్వే జంక్షన్ నుంచి డి.ఆర్.ఎం. కార్యాలయం వరకు నిరసన ప్రదర్శనను నిర్వహించి కార్యాలయం ముందు ధర్నా చేశారు. కార్యక్రమంలో సంఘం గుంతకల్లు డివిజన్ నాయకులు విరుపాక్షి, కృష్ణరంగయ్య, భీమలింగప్ప, మరళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పూర్తి

అనంత గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎట్టకేలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేశారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1250 ఇళ్లు మంజూరు కాగా రాజకీయ కారణాల వల్ల 900 ఇళ్లకు లబ్ధిదారులను సిఫారసు చేయలేదు. గడువు పూర్తయినా లబ్ధిదారుల జాబితా పంపక పోవడంతో ఇళ్ల నిర్మాణానికి గ్రహణం పట్టింది. దీనిపై 'ఈనాడు'లో రాసిన కథనానికి ప్రజాప్రతినిధులు స్పందించారు. మొత్తం 900 ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఫలితంగా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

వేధింపులు ఆగడం లేదు

- తల్లిదండ్రుల ఆవేదన
- వైద్య కళాశాల ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: 'వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరుగుతోంది. గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్నారు. మా కుమారుడికి ఇబ్బంది వచ్చింది. చెప్పాలని యత్నించాం. కానీ మా అబ్బాయే వద్దన్నాడు. తొలి సంవత్సరంలో ఐదు నెలలు ర్యాగింగ్‌కు భయపడి చదవడం లేదు. మిగిలిన నాలుగు నెలల్లో ఎలా చదువుతారు. ప్రథమ సంవత్సరం సిలబస్ చాలా కష్టం. అందుకే మాకు కడుపుకోత మిగిలింది. ఇలాంటి పరిస్థితి ఇతరులకు రాకుండా చూసుకోండి'.. అంటూ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన వైద్య విద్యార్థి యశ్వంత్ తల్లిదండ్రులు చంద్రశేఖర్, సుమతి ఆవేదనతో చెప్పారు. బుధవారం వీరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వెంకటేశ్వర్‌రావును కలిశారు. తమ బాధను, కుమారుడి తీరు గురించి తెలియజేశారు. ఈనెల 17న తమ బిడ్డ చనిపోయాడు. ఏం జరిగిందో కనీసం అడగలేదు. ఇది ఏమాత్రం సబబుకాదని వారు పేర్కొన్నారు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో బ్యాగుతో మా బిడ్డ బయటకు వెళితే సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారు. ఎక్కడికి వెళ్తున్నావన్న విషయాన్ని కూడా అడగలేదు. ఆ క్షణంలో ఆపి ఉంటే మా బిడ్డ బతికేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని విధాలా విచారణ చేశాం. కష్టంగా భావించే అనాటమీ పరీక్ష సులువుగా పూర్తి చేశారు. ఫిజియాలజీలో ఏమాత్రం ఒత్తిడి లేదని స్నేహితులు చెప్పారు. నిత్యం నిఘా ఉంచామని ప్రిన్సిపల్ అన్నారు. ఇలాంటి కష్టం ఇతర తల్లిదండ్రులకు రాకుండా శ్రద్ధ చూపాలని వారు సూచించారు.



ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్న తల్లిదండ్రులు

కర్ణాటక సంగీత విద్వాంసుడి అస్తమయం



స్వామి (దాచినచిత్రం)

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని గోవిందవాడ గ్రామస్థుడు, కురుబ కుల గురువు, కర్ణాటక సంగీత విద్వాంసుడు.. వడియార్ పంపాపతి స్వామి (105) ఇక లేరు. గత కొంత కాలం నుంచి తీవ్ర అస్వస్థతకు గురైన ఆయన.. బుధవారం పరిస్థితి విషమించి చనిపోయారు. స్వామి కర్ణాటక సంగీతంలో ప్రావీణ్యులు. అత్యంత ప్రతిభావంతులైన ఆయన్ను కర్ణాటక ప్రభుత్వం వివిధ పురస్కారాలతో సన్మానించింది. స్వామి మృతి పట్ల మంత్రి కాలవ శ్రీనివాసులు, పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారధి, రాయదుర్గం తాలూకా కురుబ సంఘం అధ్యక్షుడు ఎస్‌కే మల్లికార్జున, రాయదుర్గం మండల తెదేపా కన్వీనర్ హనుమంతు, మండల కురుబ సంఘం అధ్యక్షుడు మల్లికేతి హనుమంతు తదితరులు సంతాపం తెలిపారు.

డీఏ వర్తింపజేయాలి

అనంతపురం(వైద్యం): జిల్లాలోని అన్ని రకాల కేడర్లలో పనిచేస్తున్న ఆరోగ్య ఒప్పంద ఉద్యోగులకు డీఏ వర్తింపజేయాలి. ప్రభుత్వం నిర్దేశించిన తాజా ఉత్తర్వును తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని టీఎన్‌టీయూసీ అనుబంధ తెలుగునాడు వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లక్ష్మన్న, నాగరాజు కోరారు. బుధవారం వారు డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణను కలిసి వినతిపత్రం అందజేశారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

సీఎం దృష్టికి విగ్రహ ధ్వంసం సంఘటన

హిందూపురంఅర్బన్,న్యూస్‌టుడే: హిందూపురం బాలాజీనగర్‌లోని భజనమందిరం, వాసవిమాత విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు నవ్యాంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్రాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన హిందూపురానికి విచ్చేశారు. కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాలాజీనగర్‌లో ధ్వంసమైన భజన మందిరాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జేపీకే రాము, యువజన సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్, సందేశ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఘటన వెనుక శక్తులపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కొత్త మందిరం పునర్‌నిర్మాణం చేపట్టకపోతే ఆందోళనకు దిగుతామన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వైకాపా అధికారంలోకి వస్తే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ నాయకులు ప్రకటించటంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు శబరి, రాఘవేంద్ర, కలవల సంతోష్, కృష్ణమూర్తి, శ్యాంబాబు, ప్రకాష్, రఘు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఖాళీలు భర్తీ చేయాల్సిందే

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: తపాలా శాఖలో వివిధ పోస్టుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అఖిల భారత తపాలా ఉద్యోగుల పీ-3, పీ-4 రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపాలా శాఖలో వివిధ రకాల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, గ్రామీణ తపాలా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ బుధవారం దేశవ్యాప్తంగా ఒక రోజు సమ్మె చేయాలని కేంద్ర కమిటీ తీర్మానం మేరకు జిల్లా అంతటా తపాలా ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. అనంతపురం నగరం ప్రధాన తపాలా కార్యాలయం ఆవరణలో బుధవారం ఉద్యోగులు ధర్నా చేశారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వివిధ పోస్టాఫీసుల్లో ఖాళీలను భర్తీ చేయడంలో కేంద్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రతినిధులు వెంకటస్వామి, రాఘవేంద్ర ప్రసాద్, పలువురు తపాలా ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు. సమ్మెకు మద్దతుగా గ్రామీణ తపాలా ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, చంద్రమోహన్ తదితరులు ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు.

ఐదోరోజు గ్రూపు-I పరీక్ష

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూపు-1 ప్రధాన పరీక్ష బుధవారం ఐదోరోజు ప్రశాంతంగా ముగిసింది. మొత్తం రెండు కేంద్రాల్లో 688 మంది అభ్యర్థులకు గాను 412 మంది హాజరుకాగా 276 మంది గైర్హాజరయ్యారని పరీక్షల కోఆర్డినేటర్, డీఆర్వో మల్లీశ్వరీదేవి తెలిపారు. ఏపీపీఎస్సీ సహాయ కార్యదర్శులు రమణ, మహబూబ్‌బాష, సుధాకర్‌బాబు పరీక్షలను పర్యవేక్షించారు.

సాగు చేయకపోతే రాయితీ వసూలు



'ఈనాడు'లో వచ్చిన కథనం చూపుతున్న ఎంఏవో వాసుప్రకాష్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రత్యామ్నాయ విత్తనాలు తీసుకుంటే సరిపోదు. తప్పనిసరిగా సాగు చేయాలి. ఏ పంట సాగు చేశారన్నది ఈ-పంట నమోదులో తెలిసిపోతుంది. విత్తనం తీసుకుని, పంట వేయకపోతే రాయితీ వసూలు చేస్తామని వ్యవసాయ శాఖ లంకె పెట్టడంతో రైతులు కాస్త వెనక్కి తగ్గారు. గత నాలుగు రోజులుగా పంపిణీ కేంద్రాల వద్ద బారులుతీరిన రైతులు. . ఒక్కసారిగా కలెక్టర్ ప్రకటనతో వెనక్కి తగ్గారు. అనంతపురం పంపిణీ కేంద్రం వద్ద 'ఈనాడు'లో వచ్చిన కథనాన్ని గ్రామీణం వ్యవసాయాధికారి వాసుప్రకాష్ రైతులకు చూపించి, చదివి వినిపించారు.

అంగీకార పత్రం

మండల వ్యవసాయాధికారి వాసుప్రకాష్ ప్రత్యామ్నాయ విత్తనాలకు వచ్చే రైతుల కోసం అంగీకార పత్రాలను ముద్రించారు. రైతు పేరు, మండలం, గ్రామం, సర్వే నంబరు, ఎంత విస్తీర్ణం భూమి బీడుగా ఉందన్న వివరాలు, ఆ భూమిలో ప్రత్యామ్నాయ విత్తనాలను వేసుకుంటామని రైతులతో అంగీకార పత్రం తీసుకునేలా చర్యలు చేపట్టారు.

1103 క్వింటాళ్ల పంపిణీ

జిల్లాలో బుధవారం 1103 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలను 1221 మంది రైతులకు పంపిణీ చేశామని వ్యవసాయశాఖ జేడీ శ్రీరామ్మూర్తి తెలిపారు. ఉలవలు 593 మందికికి 735 క్వింటాళ్లు, ఆలసంద 427 మందికి 341 క్వింటాళ్లు, పెసలు 173 మందికి 24 క్వింటాళ్లు, అలాగే జొన్నలు, కొర్రలు, కంది విత్తనాలు పంపిణీ చేశారని జేడీఏ తెలిపారు.

పర్వతారోహకుడికి సన్మానం

కమలానగర్, న్యూస్‌టుడే: దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన గుత్తి మండలం ఇసురాళ్లపల్లికి చెందిన ఉపేంద్రను జాతీయ మత్స్యకారుల సంఘ నాయకులు సన్మానించారు. బుధవారం నగరంలోని కోర్టురోడ్డు శివకృష్ణభవన్‌లో మత్స్యకారుల సంఘ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఉపేంద్ర మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సహాయం చేస్తామన్నారు. ఉపేంద్ర మాట్లాడుతూ రష్యాలోని ఎల్‌బ్రూస్ శిఖరం ఎక్కడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వెంగముని, వెంకటప్ప, నారాయణమూర్తి, వెంకటేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఉపేంద్రను సన్మానిస్తున్న నాయకులు


ఇదేం శిక్షణ!

♦ ప్రభుత్వ ఐటీఐల్లో వసతుల కరవు ♦ కనిపించని పరికరాలు ♦ నైపుణ్యాలకు దూరమవుతున్న విద్యార్థులు



అనంతపురం ఐటీఐలో భారీ యంత్రాలు

న్యూస్‌టుడే-అనంతపురం విద్య



బోధన కంటే ప్రయోగాత్మక శిక్షణకు మారుపేరు పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐటీఐ)లు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దే మహోన్నత ఆశయంతో వాటిని ఏర్పాటు చేశారు. ఇందులో 70 శాతం ప్రయోగాత్మక శిక్షణ, 30 శాతం థియరీ ఉంటుంది. సరైన సౌకర్యాలు లేకపోవటంతో విద్యార్థులు తరగతిగదిలో పాఠాలకే పరిమితమవుతున్నారు. మరోవైపు గుర్తింపు లేకపోవటంతో అదనంగా పరీక్షలు కూడా రాయాల్సి వస్తోంది. జిల్లాకు పరిశ్రమలు భారీగా వస్తున్న నేపథ్యంలో అధికారులు ప్రభుత్వ ఐటీఐలపై దృష్టి సారిస్తే వేలాది మంది విద్యార్థులకు ఉపాధి లభించే అవకాశం ఉంది.

జిల్లాలో మొత్తం 38 ఐటీఐలు ఉన్నాయి. అందులో ప్రభుత్వ ఐటీఐలు 6. సులభంగా ఉద్యోగాలు వస్తుండటంతో ఈ కోర్సులపై యువత ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇవ్వాల్సిన ఐటీఐలు ధ్రువపత్రం ఇచ్చే యంత్రాల్లా మారిపోయాయి. భారత నాణ్యతా నియంత్రణ(క్యూసీఐ) మండలి నిబంధనల మేరకు పారిశ్రామిక సంస్థల్లో విద్యార్థులకు అవసరమైన ప్రయోగయంత్రాలు ఉండాలి. తనిఖీల సమయంలో యంత్రాలు లేకపోవడంతో ఆయా కోర్సులకు అనుమతి దక్కటంలేదు. అనంతపురంలో ప్రభుత్వ బాలుర ఐటీఐ, బాలికల ఐటీఐలకు క్యూసీఐ గుర్తింపు ఉంది. 2008లో హిందూపురం, తాడిపత్రి, గుంతకల్లు, ఉరవకొండల్లో ఏర్పాటు చేయగా వాటి పరిస్థితి అధ్వానంగా ఉంది. ఇప్పటిదాకా సొంత భవనాలు మంజూరు కాలేదు. విద్యార్థులకు 6 గంటలు యంత్రాలపై శిక్షణ, 2 గంటలు థియరీకి కేటాయించాలి. యంత్రాలు సరిపడా లేకపోవడంతో కేవలం థియరీతోనే నెట్టుకొస్తున్నారు. ఫలితంగా విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్నారు. మరోవైపు ఈ నాలుగు ఐటీఐల్లో పలు కోర్సులకు క్యూసీఐ అనుమతి లేకపోవడంతో అదనంగా పరీక్షల భారం పడుతోంది. సాధారణంగా ఎస్‌సీవీటీ నాలుగు సెమిస్టర్లు ఉత్తీర్ణులైతే సరిపోతుంది. అనుమతి లేకపోవటంతో అదనంగా ఎన్‌సీవీటీ నాలుగు సెమిస్టర్లు కూడా రాయాల్సి వస్తోంది. ఇవన్నీ గట్టెక్కితేనే ధ్రువీకరణపత్రం చేతికందుతుంది.

మొత్తం ఐటీఐలు	విద్యార్థులు	ప్రభుత్వ ఐటీఐలు	క్యూసీఐ గుర్తింపు లేనివి
38	7306	6	4

సిబ్బందిలేక...

ఐటీఐ ఏర్పాటు కావాలంటే కచ్చితంగా ఐదుగురు సహాయ శిక్షణాధికారులు, ఒక శిక్షణాధికారి, ఒక ప్రధానాచార్యుడు ఉండాలి. ట్రేడ్లు, షిఫ్టులు పెరిగితే ఆ సంఖ్య మరింత అధికమవుతుంది. తాడిపత్రి, ఉరవకొండ, గుంతకల్లు, హిందూపురంలో ప్రధానాచార్యులు, శిక్షణ అధికారులు మాత్రమే శాశ్వత సిబ్బంది ఉన్నారు. సహాయ శిక్షణాధికారులు లేకపోవడంతో ఒప్పంద శిక్షకులతోనే నెట్టుకొస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో శిక్షణాధికారులు తొమ్మిది మంది ఉన్నారు. సహాయ అధికారులు 28మందికి 12 మంది మాత్రమే ఉన్నారు. ఉప శిక్షణాధికారులు 22 మందికి కేవలం 18మంది మాత్రమే ఉన్నారు. శిక్షకుల కొరత ఉన్నా పరికరాలు అందుబాటులో ఉండటం, పర్యవేక్షణ సజావుగా సాగుతుండటంతో విద్యార్థులకు ఆశావహ ఫలితాలు అందుతున్నాయి.

అటకెక్కిన పరికరాలు

హిందూపురం: హిందూపురంలోని త్యాగరాజనగర్‌లో 2008లో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జనవరి వరకు అద్దె భవనంలోనే కొనసాగింది. అనంతరం లేపాక్షి మండలం కంచిసముద్రం సమీపంలోని బీసీ వసతిగృహానికి మార్చారు. ఈ భవనం శిథిలావస్థకు చేరింది. ప్రస్తుతం వివిధ ట్రేడ్లలో 90 మంది విద్యార్థులున్నారు. వసతులు లేకపోవటంతో హిందూపురం నుంచి తీసుకొచ్చిన పరికరాలను గదులకే పరిమితం చేశారు. మండల కేంద్రానికి కిలోమీటరు దూరంలో ఉండటంతో రవాణాసౌకర్యం లేక విద్యార్థులు నడిచివెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇద్దరు శాశ్వత సిబ్బంది, మరో పదిమంది ఒప్పంద ఉద్యోగులు ఉన్నారు. వారే విడతలవారీగా తరగతులు బోధిస్తున్నారు.



ఒకే గదిలో విద్యార్థులు, పరికరాలు

కనీస సదుపాయాలేవీ?

ఉరవకొండ పట్టణం: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను 2008లో ఏర్పాటు చేశారు. ఆరు ట్రేడ్లు ఉన్నాయి. మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కలిపి ప్రస్తుతం 230 మంది ఉన్నారు. సొంత భవనం లేదు. శివరామిరెడ్డి కాలనీలోని డీఆర్‌డీఏ భవనంలో కార్యాలయం, అక్కడ అందుబాటులో ఉన్న ఇరుకుగదుల్లో మూడు ట్రేడ్‌లకు ప్రయోగశాలలు నిర్వహిస్తున్నారు. తరగతులను గాంధీబజారులోని బాలికల ఉన్నత పాఠశాల పాత భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ రెండు భవనాలకు మధ్య దూరం సుమారు 3 కి.మీ. ఉంటుంది. విద్యార్థులు రెండుచోట్లకు తిరగటానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండుచోట్లా కనీస సదుపాయాలు లేవు. మూడెకరాల స్థలం ఉన్నా, సకాలంలో సొంత భవనాలు నిర్మితమవలేదు.



అసౌకర్యాల నడుమ బోధన

ప్రతిపాదనలు పంపాం



ఐటీఐల్లో శిక్షణలో పలు మార్పులు వచ్చాయి. విద్యార్థులకు ఉద్యోగాలు సులభంగా అందుతున్నాయి. అనంతపురం ఐటీఐలో సిబ్బంది కొరత ఉన్నా విద్యార్థులకు ఆశావహ తర్ఫీదు అందుతోంది. 70 శాతం ప్రయోగాత్మక అధ్యయనానికే ప్రాధాన్యం ఇవ్వాలి. అన్ని ప్రాంతాల్లో భవన నిర్మాణానికి స్థలం ఉంది. నిధులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాం.

-జె.ప్రసాదరావు, జిల్లా కన్వీనరు

ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిందే...



ఉన్నత పాఠశాలలోనే తరగతులు

గుంతకల్లు: గుంతకల్లు ప్రభుత్వ ఐటీఐను స్పిన్నింగ్ మిల్లుకు చెందిన ఉన్నత పాఠశాలలో కొనసాగిస్తున్నారు. ఇక్కడ సుమారు 130 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రయోగాత్మక శిక్షణకు అవసరమైన పరికరాలు లేవు. చిన్నచిన్న యంత్రాలు మాత్రమే ఉన్నాయి. విద్యార్థులు అనంతపురం, ధర్మవరం ఐటీఐలు, పట్టణంలోని ప్రైవేటు వర్క్‌షాపులకు వెళ్లాల్సి వస్తోంది. దూరప్రాంతాలకు వెళ్లలేక విద్యార్థులు అవస్థ పడుతున్నారు. ట్రేడ్‌కు సంబంధించి కనీస పరిజ్ఞానం లేక ఉపాధి అవకాశాలను కూడా అందుకోలేకపోతున్నారు.

వర్షం వస్తే ఇక్కట్లే...

తాడిపత్రి గ్రామీణం: తాడిపత్రి మార్కెట్‌యార్డ్‌లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో గదుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొత్తం 178 మంది విద్యార్థులు ఉన్నారు. ఐదు ట్రేడ్లకు నాలుగు తరగతులు మాత్రమే ఉన్నాయి. విద్యుత్తు సౌకర్యం సక్రమంగా లేదు. వర్షపు నీరు తరగతి గదిలోకి వస్తోంది. ఒకే గదిలో పరికరాలు, విద్యార్థులు ఉన్నారు. ప్రధానాచార్యుడు, శిక్షణాధికారి, సహాయ శిక్షణాధికారి, ఐదుగురు ఒప్పంద సిబ్బంది ఉన్నారు.



ఒకే గదిలో ప్రథమ, ద్వితీయ విద్యార్థులు, పరికరాలు

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహిద్దాం

ఎస్పీ అశోక్‌కుమార్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజల మనోభావాలు, భక్తి భావాలకు అటంకం కలిగించకుండా వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వద్దని ఎస్పీ అశోక్‌కుమార్ కోరారు. వేడుకల నిర్వాహకులకు, ప్రజలకు ఆయన బుధవారం పలు ఆదేశాలను ఓ ప్రకటన ద్వారా జారీ చేశారు. వినాయక మంటపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు సంబందిత పోలీసు స్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించకుండా వీధుల్లో మంటపాలు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. పోలీసు అధికారులు పరిశీలించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉన్న వాటికి మాత్రమే నగర పాలక సిబ్బందితో మాట్లాడి అనుమతి ఇవ్వాలన్నారు. గాలి, వర్షాలకు మంటపాలు పడిపోకుండా, విద్యుదాఘాతానికి తావు లేకుండా మంటపాలను నాణ్యతమైన వస్తువులతో ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తి భావనకు విరుద్ధంగా మద్యం, జూదం, రికార్డు డాన్సులు మంటపాల వద్ద చేపట్టవద్దన్నారు. రాజకీయ ప్రసంగాలు, నినాదాలు చేయరాదన్నారు. వ్యక్తులు, సమూహాలను రెచ్చగొట్టేలా ప్రసంగాలు ఉండరాదన్నారు. పెద్ద విగ్రహాలను ఏర్పాటు చేసే వారు రికార్డింగ్ సదుపాయం ఉన్న సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. బలవంతపు వసూళ్లు చేయరాదన్నారు. మంటపాల వద్ద టపాసులను కాల్చవద్దనీ.. ప్రతిమల వద్ద దీపాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. 24 గంటలు ముగ్గురు వలంటీర్లు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంటపాల వద్ద ఏదైనా ఘటన జరిగితే 100, 99898 19191కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు. భక్తి గీతాలను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వేసుకోవాలన్నారు. ఆసుపత్రులు, విద్యాసంస్థలు, న్యాయస్థానాలు నిశ్శబ్ద జోన్ కిందకు వస్తాయనీ.. వీటి పరిధిలో నిశబ్దంగా ఉండాల్సి ఉందన్నారు. ప్రతిమల ఏర్పాటు నుంచి నిమజ్జనం దాకా పోలీసు గస్తీ, నిఘా కొనసాగుతుందన్నారు.

Junior Inter

STUDY PLAN

CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) I.E.$_1$ & I.E$_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6
2) Hydrogen bond, types
3) Dipole moment def., applications
4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p – C_v$ = R 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** **SAQs:** 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.

4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్

ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం. మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి ముున్ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.



రచయిత

- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ. 20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్గింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నెరవేరినట్లే.

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1　2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1　4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ　2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ　4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి　2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి　4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్　2) ఫ్రాన్స్　3) జర్మనీ　4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27　2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29　4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14%　2) 15%　3) 16%　4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్　2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా　4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST　2) SGST　3) IGST　4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు　2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు　4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1)　2) 299 ఎ (1)
3) 279 ఎ (1)　4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా　2) అసోం
3) గుజరాత్　4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ　2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్　4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ

pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!



కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్...
బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్...
తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్...
వివరాలు చదివేయమంటున్నాయ్...

చుకుచుకు కాదు... రయ్ రయ్!

1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకు పైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మొనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్ఆర్ కింగ్డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

> మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు
> – గౌతమ బుద్ధుడు

చిలిపి ప్రశ్న

రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?



నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్

కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం	V			5. పెళ్లి	V		
2. గెలుపు	V			6. అమ్మకం	V		
3. ఖరీదు	V			7. నమ్మకం	V		
4. ఆశ్చర్యం	V			8. పద్ధతి	V		

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు

గబగబా అనండి

పళ్లెంలో అక్షంతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:


9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6

ఎందుకు? ఏమిటి? ఎలా?

గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ



జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్ల వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

పట్టువీడని హౌస్ సర్జన్లు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కారమయ్యే దాకా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తాం. భత్యం, వార్డులో పడుతున్న ఇబ్బందులను తీరిస్తేనే ఆందోళన విరమించి విధులకు హాజరవుతామని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి హౌస్ సర్జన్లు తెగేసి చెప్పారు. రెండో రోజైన బుధవారం కూడా ఓపీ ప్రధాన విభాగం ఎదుట నిరసనకు దిగారు. వారు మాట్లాడుతూ నాలుగు మాసాలుగా స్టయిఫండ్ చెల్లించ లేదన్నారు. ఇక్కడి సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తున్నారు. అలాగే వార్డుల్లో నర్సులు ఏమాత్రం పని చేయడం లేదంటూ ఆరోపిస్తున్నారు. ఛాతీ-క్షయ వైద్య విభాగం ఇన్‌ఛార్జి హెచ్‌ఓడీ ఆచార్య రామస్వామి, రక్త నిధి వైద్యాధికారి శివకుమార్ వారితో పలు దఫాలుగా చర్చించారు. కొందరు హౌస్ సర్జన్లను వెంటపెట్టుకుని ఆర్ఎంఓ డాక్టర్ లలితతో మాట్లాడించారు. రెండు ప్రస్తుతం సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అయితే ఈరోజు ఆందోళన విరమిస్తాం. విధులకు వెళ్తాం. గురువారం కూడా నిరసన చేపడతాం. స్టయిఫండ్ తమ ఖాతాల్లో జమ అయ్యేదాకా ఆందోళన కొనసాగిస్తామని వారు తెగేసి చెప్పారు.



ఆర్ఎంఓతో చర్చిస్తున్న హౌస్‌సర్జన్ల నాయకులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'దొండకాయ పల్లీ ఇగురు' మీచేతి వంట 'మిక్స్‌డ్ వెజ్ పికిల్', '**ఆలూ తోటకూర వేపుడు**', జస్ట్ ఎ మినిట్ '**క్యాప్సికం ఫ్రిట్టర్స్**' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెంలో పరవళ్ళు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా. 9:30).
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: కాబోయే అల్లుడు (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: హంతకులొస్తున్నారు జాగ్రత్త! (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జీవితమే ఒక సినిమా (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: రామరాజ్యం (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడో క్రీప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – పన్నీర్ మఖనీ రైస్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం)** – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - అక్కి రోటీ & రాజంకి చట్నీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – బెల్లం రవ్వ హల్వా, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - షెజ్వాన్ బ్రోకోలీ పీనట్ టిక్కీ, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)** – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – పన్నీర్ టమాటో మసాలా, **మ.2.30: చోటా షెఫ్** – పొటాటో క్యాబేజి బాల్స్, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి** – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, **మ.5.15: స్నాక్స్** - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

భక్తి TV: **ఉదయం:** 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండెఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.

వరి నాట్లలో మెలకువలు

ఖరీఫ్ వరినాట్లలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించడంతో పాటు చీడపీడలను తగ్గించుకోవచ్చని అనంతపురం గ్రామీణ వ్యవసాయాధికారి జె.వాసుప్రకాష్ వివరించారు.



- ★ వరినారు నాటేందుకు వారం రోజుల ముందు 5 సెంట్ల నారుమడిలో 1.5 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవాలి. దీంతో ప్రధాన పొలంలో నాటిన 25 రోజుల వరకు ఆకుముడత, ఇతర చీడపీడలు ఆశించవు.
- ★ పచ్చిరొట్ట పైర్లను విత్తి, 40-45 రోజుల్లో కలియదున్నాలి. పచ్చిరొట్ట ఎరువు బాగా కుళ్లడానికి ఎకరాకు 100 కిలోల సింగిల్‌సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి.
- ★ దమ్మును కేజ్ వీల్స్‌తో కాకుండా, రొటవేటర్‌తో చేసుకోవాలి. కేజ్‌వీల్స్‌తో చేయడంవల్ల పొలం గుంతలుగా తయారవుతుంది. రొటవేటర్‌తో దమ్ము చేస్తే నేల చదునుగా తయారవుతుంది. నీటి యాజమాన్యానికి అనువుగా ఉంటుంది.
- ★ వరి చివరి దమ్ములో ఎకరానికి 50 కిలోల డీఏపీ, 20 కిలోలు పొటాష్, 10 కిలోల యూరియా వేసుకోవాలి. పొలంలో జింక్‌లోపం ఉంటే.. ఎకరాకు 20 కిలోల జింకుసల్ఫేట్ వేసుకోవాలి. ప్రధాన ఎరువులకు జింకు వేయడానికి కనీస వ్యవధి మూడ్రోజులు ఉండాలి.
- ★ నాట్లు వేసే సమయంలో దీర్ఘకాలిక రకాలైతే చదరపు మీటరుకు 30 కుదుళ్లు, మధ్యకాలిక రకాలైతే 45 కుదుళ్లు, స్వల్పకాలిక రకాలైతే 55 కుదుళ్లు నాటుకోవాలి.
- ★ వీలైనంత వరకు 25 రోజుల వయస్సు నారును నాటుకోవడం మంచిది. కుదురుకు 2 లేదా 3 మొక్కలు ఉండేలా చూసుకోవాలి.
- ★ నాట్లు వేసిన వారం రోజులలోపు 2 మీటర్ల ఎడంగా కాలిబాటలు ఏర్పాటు చేసుకోవాలి. దీనివల్ల పైరుకు గాలి, వెలుతురు బాగా సోకుతుంది. చీడపీడల ఉధృతి ఉండదు. ఈ సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించవచ్చు.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు

మొక్కజొన్న ఆహార పంటగానే గాక దాణాగా, పశువుల మేతగా, పరిశ్రమల్లో ముడి సరుకుగా ఉపయోగపడుతుంది. కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకుంటే కాండం తొలిచే పురుగు ఆశించకుండా మంచి దిగుబడి సాధించి, మంచి లాభాలు పొందవచ్చని ఆమదాలవలస ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.చిట్టిబాబు తెలిపారు.



కాండం తొలిచే పురుగు

- ★ మొక్క మొలకెత్తిన 10 నుండి 40 రోజులు వరకు ఈ పురుగు ఆశిస్తుంది.
- ★ దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్ల మీద గుడ్లు పెడతాయి.
- ★ ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకు వస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.
- ★ కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.
- ★ లార్వాలు ఎదుగుతున్న కొద్ది లోపల అంకురం తినడం వల్ల మొవ్వు ఎండిపోతుంది. మొవ్వు చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.
- ★ కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

- ★ పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.
- ★ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.
- ★ పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం (వ్యవసాయం)

బతుకునిచ్చే మొక్క.. బతికించే లెక్క

మొక్కను బతికించుకునేందుకు రైతు ప్రయత్నం



మామిడి తోటకు గడ్డుకాలం



ఉత్తరాది రాష్ట్రాలు వర్షాలతో అల్లాడిపోతున్నాయి. మన ప్రాంతంలో చినుకు జాడలేక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు పంటలు వేయకుండా పొలాలను బీడుగా వదిలేస్తే.. సాగుచేసిన వారు పంటను కాపాడుకొనేందుకు నానా తంటాలు పడుతున్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ఎన్.ఎస్. గేటు వద్ద రైతు రామన్న తనకున్న 4.50 ఎకరాల్లో మామిడి తోట సాగుచేశారు. మూడేళ్లుగా ప్రభుత్వం అందించిన చేయూతతో మొక్కలు పెంచారు. ఈ ఏడాది నుంచి రైతులే వాటిని పెంచుకోవాలి. ప్రస్తుతం వర్షాలు కురవక పోవటంతో తనయుడు మురళీకృష్ణతో కలిసి గ్రామం నుంచి నీటిని బిందెలతో తెచ్చి ప్రతి మొక్కకు సగం బిందె నీరు పోస్తూ.. బతికించే ప్రయత్నం చేస్తున్నారు. తోటలో మొత్తం 460 మామిడి మొక్కలు ఉన్నాయి. **- ఈనాడు, అనంతపురం**

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనారసింహుడి ఆలయంలో గురువారం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 10 అభిషేకాలు, ఒక స్వర్ణకవచ సేవ నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 వరకు భక్తులకు స్వామివారి దర్శనం కొనసాగుతుంది. స్వామివారి నిత్యాన్నదానంలో బుధవారం 221 మంది భోజనం చేశారు. ఆలయంలో బసచేసేందుకు ఎనిమిది గదులను రిజర్వు చేసుకున్నట్లు ఆలయవర్గాల సమాచారం. అన్నదానం కోసం భక్తుల నుంచి రూ.8200 విరాళం అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



మాట్లాడుతున్న బాలచందర్

ప్రశాంతి నిలయం సమాచారం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సాయికుల్వంత్ మందిరంలో గురువారం కార్యక్రమాల సమయసారిణి ఇలా ఉంటుంది. ఉదయం 5.10 గంటలకు ఓంకారం, 5.20 గంటలకు సుప్రభాతం, 5.40 గంటలకు నగరసంకీర్తన, 6.30 నుంచి 7.30 గంటల వరకు అభిషేక పూజలు ఉంటాయి. సత్యసాయి మహాసమాధి వద్ద ఉదయం 8 నుంచి 9 గంటల వరకు భక్తుల వేదపారాయణం, 9 నుంచి 9.30 గంటల వరకు భక్తుల భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 9.30 నుంచి భక్తులు ఉన్నంత వరకు మహాసమాధిని దర్శించుకోవచ్చు. సాయంత్రం 4.30 నుంచి 5గంటల వరకు వేదపారాయణం, 5 నుంచి 6 గంటల వరకు సత్యసాయి భక్తులు భజనలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల నుంచి భక్తులు ఉన్నంత వరకు మహాసమాధిని దర్శించుకోవచ్చు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగం

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: మార్కులతో ఉద్యోగాలు వచ్చే రోజులు పోయాయని ఎస్కేయూ రెక్టార్ ఆచార్య లజపతిరాయ్ పేర్కొన్నారు. బుధవారం ఎస్కేయూలోని ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంజినీరింగ్ కోర్సులో నాలుగేళ్ల పాటు ఎలా నడుచుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పట్టాలు పొందుతున్నా ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలు లేకపోవడంతో కనీసం 15 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదన్నారు. నాలుగేళ్ల కోర్సులో సమయపాలన, క్రమ శిక్షణ, నైపుణ్యాలు సాధించేందుకు కష్టపడాలన్నారు. రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు వేగంగా అర్థం చేసుకునే గుణం అలవరచుకోవాలన్నారు. పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. యువత ఆలోచనలకు అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం వారధిగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ ఆచార్యులు శశిధర్, ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెక్టార్ లజపతిరాయ్

నేడు గృహనిర్మాణ సంస్థ ఎండీ రాక

అనంత గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండీ కాంతిలాల్ దండే గురువారం అనంతపురం రానున్నారు. అనంత నగరం, పరిసర ప్రాంతాల్లో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకాల కింద నిర్మించిన పక్కా ఇళ్లను పరిశీలిస్తారు. అనంతరం జడ్పీ హాలులో ప్రాంతీయస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి రాయలసీమ జిల్లాల గృహనిర్మాణ సంస్థ అధికారులు హాజరుకానున్నారు.

ప్రజల ఆత్మబంధువు పోలీసు

మూడోరోడ్డు(అనంతపురం), న్యూస్‌టుడే: ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి పోలీసులు ఆత్మ బంధువుగా మెలుగుతున్నారని వ్యక్తిత్వ వికాస నిపుణులు, అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచందర్ తెలిపారు. పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పొందుతున్న ఎస్సైలకు పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం పోలీసులకు ఉందన్నారు. చట్టపరిధిలో తమకున్న అధికారంతో పౌరులకు ఎన్నో సేవలు అందించవచ్చన్నారు. నిజాయతీ, నిబద్ధత, విలువలతో పని చేస్తే బాగా రాణిస్తారన్నారు. పోలీసు శాఖకు ప్రతిష్ఠ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఫెన్సింగ్ సంఘం ఈసీ సభ్యుడి ఎన్నిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ ఫెన్సింగ్ సంఘం కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా ఎ. మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర, జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయనకు జాతీయ సంఘంలో చోటుదక్కింది. రెండురోజుల క్రితం చత్తీస్‌ఘడ్‌లో ఎన్నికలు జరిగాయి. కొన్నేళ్లుగా ఫెన్సింగ్ సంఘం జిల్లా కార్యదర్శిగా ఉన్న ఆయన రాష్ట్ర విభజన తర్వాత ఏపీ సంఘం కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడేళ్లలోనే జాతీయ సంఘంలో ఈసీ సభ్యుడిగా ఎన్నిక కావడం విశేషం. ఈ సందర్భంగా పలు క్రీడాసంఘాలు, సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



మురళీకృష్ణ

ఫుట్‌బాల్ ఛాంపియన్ అనంత

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సబ్‌జూనియర్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను అనంతపురం జట్టు సొంతం చేసుకుంది. బుధవారం అనంత క్రీడా గ్రామంలో ఉత్కంఠగా జరిగిన తుదిపోరులో ఆతిథ్య జట్టు విశాఖ జట్టును 3-0 గోల్స్ తేడాతో ఓడించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన విశాఖ జట్టు లీగ్ నుంచి సెమీఫైనల్ వరకు ఎదురులేని విజయాలు సాధించింది. అయితే ఫైనల్లో తలవంచింది. ఆట ద్వితీయార్థంలో అనంతపురం ఆటగాళ్లు చెలరేగారు. డిఫెన్స్, పాసింగ్‌లతో ప్రత్యర్థి జట్టుకు ముచ్చెమటలు పట్టించారు. జట్టులోని రాజ్‌కుమార్, రంగస్వామి కళ్లు చెదిరే గోల్స్‌ను చేశారు. తృతీయస్థానం స్థానం కోసం జరిగిన వర్గీకరణ పోటీలో కడప జట్టు చిత్తూరు జట్టుపై 4-0 గోల్స్ తేడాతో గెలిచింది. దీంతో కడపకు మూడో స్థానం దక్కింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్ పోటీలో అనంతపురం జట్టు 2-1 గోల్స్ తేడాతో కడప జట్టును మట్టికరిపించింది. మరో సెమీస్‌లో విశాఖ జట్టు చిత్తూరుపై 3-1 గోల్స్ తేడాతో గెలిచింది. ముగింపు కార్యక్రమానికి ఆర్డీటీ పీడీ మాంచో ఫెర్రర్, ఆన్‌సెట్ సీఈఓ వెంకటేశం, డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్, రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి నాగరాజు, కోశాధికారి భాస్కర్‌రెడ్డి ఆర్డీటీ డాక్టర్ సయ్యద్ తదితరులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతగా నిలిచిన అనంతపురం జట్టుకు రైల్వే సీఐ తబ్రేజుద్దీన్ రూ.5 వేలు నగదు బహుమతి అందజేశారు. ఆటలో మురిపించిన ప్రణీత్ అనే ఆటగాడికి కూడా రూ.1000 నగదు బహూకరించారు.



విజేత జట్టు అనంతపురం



హోరాహోరీగా తుది పోరు